జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
మంగళవారం 15,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10

# అగ్నిమాపక వారోత్సవాలు

## - ముఖ్యఅతిథిగా హన్మకొండ జిల్లా కలెక్టర్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి 14 (ప్రజా జ్యోతి) :**



హన్మకొండ జిల్లా అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించే వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై రిబ్బన్ కట్ చేసి వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈనెల 14 నుండి 20 వం-కు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు హనుమకొండ అగ్నిమాపక కేంద్రం లో అగ్ని ప్రమాదంలో మరణించి నటువంటి అగ్నిమాపక సిబ్బందికి నివాళులు అర్పించి అగ్నిమాపక శాఖ జండాను హాఫ్ మాస్ట్ చేయడం జరిగింది. అదేవిధంగా అగ్నిమాపక కేంద్రం లో నూతన స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి కె జయపాల్ రెడ్డి, కేంద్రాధికారి ఎల్. దయాకర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన పరశురాంపల్లి గ్రామస్థులు

- గ్రామ తరలింపుకు సహకరించాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన మంత్రి కిషన్ రెడ్డి
- తమ వంతు సహకరిస్తామని గ్రామస్థులకు హామీ



గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 14 : పరశురాంపల్లి గ్రామస్థులు సోమవారం హైదరాబాద్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని కలిసి గ్రామ తరలింపు కోసం వినతి పత్రాన్ని అందజేశారు. బిజెపి రాష్ట్ర యువజన నాయకులు ఉడుత నాగరాజు ఆధ్వర్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి గ్రామస్థులు ఓసి త్రీ వల్ల జరిగే నష్టాన్ని కాలుష్యాన్ని బ్లాస్టింగ్ వల్ల దుమ్ము ధూళి వస్తుందని గ్రామస్థులకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మంత్రి కిషన్ రెడ్డికి వివరించారు. గ్రామస్థుల సమస్యలను సావధానంగా విన్న కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ గ్రామ తరలింపు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. త్వరితగతిన తమ గ్రామాన్ని తరలించేలా చూడాలని గ్రామస్థులు మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ తరలింపు విషయమై పూర్తి సమాచారం తెలుసుకుంటామని గ్రామస్థులకు ఇబ్బంది లేకుండా చూసే ప్రయత్నం చేస్తామని మంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులర్పించిన " మంత్రి కొండా సురేఖ "





**వరంగల్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
సమసమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ, మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ లతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడతూ.. సమానత్వానికి శిల్పి, రాజ్యాంగానికి నేత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆయన ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమేనని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి సారధ్యంలో..

- 2లో..



# ఆదివాసి ఎరుకల హక్కుల సాధనకు పోరాటం చేయాలి..

- రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు
- తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆత్మకూర్ మండల కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు

**ఆత్మకూరు, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
ఆదివాసి ఎరుకల హక్కుల సాధనకు పోరాటం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు పిలుపునిచ్చారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆత్మకూరు మండల కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు హాజరై ముందుగా ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించి అనంతరం మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. హనుమకొండ జిల్లాలో ఆత్మకూరు మండల అధ్యక్షులు దుగ్యాల రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు మాట్లాడుతూ.. మండలంలో ఆదివాసి ఎరుకల ప్రజలు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎంతమంది ముఖ్యమంత్రి మారిన ఆదివాసి ఎరుకల జీవితాలు మాత్రము మారడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపుగా 8 లక్షల జనాభా కలిగి ఉండి రాజ్యాంగ పరంగా రావలసిన హక్కులు మాకు రావడంలేదని, కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కొన్ని ఆదివాసి గిరిజన తెగలకు మాత్రమే విద్యాపరంగా ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదుగుతున్నారని వారికే ప్రభుత్వాలు పాలకులు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. మా సమస్యలకు పరిష్కారం గురించి మా సామాజిక వర్గం నుండి రాజకీయంగా ఎవరు లేనందున చాలా ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. ఎవరు మా పక్షాన నిలబడి మాట్లాడేవారు లేనందున మేము చాలా ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా గౌరవ శ్రీ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు తెలంగాణ ఆదివాసి ఎరుకల జాతిని గుర్తించి అన్ని విధాలుగా..

వివరాలు 2లో..

## ఆదివాసి ఎరుకల హక్కుల సాధనకు పోరాటం చేయాలి..

ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఎరుకల జాతి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన ఇంత వరకు రాష్ట్రంలో ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్టిలో కూడా ఏ బి సి డి వర్గీకరణ కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హనుమకొండ జిల్లా అధ్యక్షులు లోకిని సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కేతిరి రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓని సదానందం, ములుగు జిల్లా నాయకులు పల్లకొండ ఎల్లా స్వామి, సాల బాబు హనుమకొండ జిల్లా నాయకులు బిజిలి ప్రశాంత్, వరంగల్ జిల్లా నాయకులు దుగ్యాల రామ్, జంగాలపల్లి రాజు, పులి చేరు సురేష్, నలగొండ మండల అధ్యక్షులు దుగ్యాల రమేష్, పులుచేరు సాంబరాజు, దుగ్యాల శ్రీను, పులి సేరు ప్రశాంత్, పులి చేరి విజయ్, దుగ్యాల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సభ ఇంచార్జ్ బాలమల్లు..



**హనుమకొండ/ ఎలుకతుర్తి, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి**

ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ స్థలాన్ని మరియు ఏర్పాట్లను పరిశీలిస్తున్న సభ ఇంచార్జ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాల మల్లు, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, గ్రీన్ ఇండియా చాలెంజ్ చైర్మన్ రాఘవ, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, అమృత్ ,రవి నాయక్ ,సూర్య కిరణ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్య కోసం 6 నెలల మృత పిండం కెఎంసికి అప్పగింత




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి.**

వరంగల్, రైల్వే గేట్ కె వి ఎన్ రెసిడెన్సీ నివాసి వాజిన పెల్లి భావన తన గర్భంలో పెరుగుతున్న 6 నెలల పిండంలో ప్రమాదమైన వ్యాధిని గుర్తించిన వైద్యులు తల్లికి అపాయం జరుగుతుంది అని గుర్తించి, పిండాన్ని తొలగించారు. తల్లి దండ్రులు "సమాజ హితం కోరి " కె ఎం సి కి వైద్య విద్య కు దానం చేయడానికి ముందుకు రాగ "తెలంగాణ నేత్ర, అవయవ ,శరీర దాతల అసోసియేషన్ "వరంగల్ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి ఆదేశం తో అనాటమీకి పిండాన్ని సిబ్బంది ప్రేమ్ కుమార్, యాదగిరి ,ప్రవీణ్ లకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునిగాల పద్మ, వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు కె మల్లారెడ్డి, పి వేణు, ప్రధాన కార్యదర్శులు ఏ రాజేంద్ర ప్రసాద్, టీ జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ విజయకుమారి , కుసుమ కవిత తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ



**గణపురం,ప్రజాజ్యోతి ఏప్రిల్ 14 :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు హన్మకొండ లోని చక్రవర్తి హాస్పిటల్స్ నిర్వాహకులు డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి,డాక్టర్ చంద్రిక రెడ్డి ల కుమారుడు ధ్రువ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం దానబస్తాలను అందజేశారు. మొదట వారి కుమారుడు ధృవ్ జన్మదిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీం-ర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో వైద్యులు యూరాలజిస్ట్ నవీన్ కుమార్ రెడ్డి - గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్యారెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు నిర్మల రెడ్డి శశికళ రెడ్డి గణపురం బీజేవైఎం నాయకులు మంద మహేష్ ఆకుల శ్రీనివాస్ మోరె ప్రేమ్ సాగర్లితదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు అర్పించిన "మంత్రి కొండా సురేఖ"



రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక చారిత్రాత్మక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని అన్నారు. పౌరుని నైతికాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని సాధించు కుందామన్నారు. దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని మంత్రి పిలుపునిచ్చారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ.. భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయంగా నిలిచిపోతుందన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమన్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలి మాట్లాడుతూ..సామాజిక, ఆర్థిక, సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తి దాయకమని, నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ ల కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి దిక్సూచి అంబేద్కర్

### - టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య




**హసన్ పర్తి, ఏప్రిల్-14(ప్రజాజ్యోతి):**

భారత దేశానికి గొప్పరాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అందరికీ సమాన హక్కుల, బాధ్యతలు అందించిన అంబేద్కర్ అందరివాడని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అన్నారు. హన్మకొండ అంబేద్కర్ సెంటర్ లో బందెల రాజభద్రయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య భారతరత్నడా. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ.... భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వాడు కాదని అంబేద్కర్ అందరి వాడని తిరుపతి అన్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం దేశ ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని సమసమాజ నిర్మాణం కోసం ప్రతిక్షణం తపించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, కాంగ్రెస్ నాయకులు గొర్రె మహేందర్, బొడ్డు ప్రసాద్, వల్లల జగన్, ఇమ్మడి రాము, ఉసిల్ల నర్సింగ రావు, రావుల రాంబాబు, చింత దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుంది

### - ఎమ్మెల్యే జీఎస్సార్




**శాయంపేట ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి:**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తుందని భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి అంబేద్కర్ కూడలి నుండి సమావేశం మందిరం వద్దకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఇందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేర్చినట్లు తెలిపారు. అదేవిధంగా, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. రైతులకు, రైతు కూలీలకు ఎకరాకు 12 వేల ఆర్థిక భరోసా ఇస్తున్నామన్నారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, భూ భారతికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కొంతమంది దళిత నాయకులు అంబేద్కర్ భవన నిర్మాణ కోసం ప్రభుత్వ స్థలం ఉందని అందులో అంబేద్కర్ భవనం నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు దీంతో తప్పకుండా అంబేద్కర్ భవనం నిర్మించి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, రఘుపతి రెడ్డి, చల్ల చక్రపాణి, అబ్బు ప్రకాష్ రెడ్డి, కృష్ణమూర్తి చందం రవి, రవీందర్, హైదర్ ,వెంకట్ రాజు రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుడుం వెంకటేష్, చిరంజీవి, ముక్కెర ముఖేష్ అరకిల దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ..ఆర్థిక సహాయం

కొడకండ్ల రూరల్, ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి): మండలంలోని మొండ్రాయి గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ట్రాక్టర్ ప్రమాదంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు తండ భాస్కర్ కుమారుడు దురదృష్టవశాత్తు ట్రాక్టర్ డబ్బా కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన బాధిత కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టేసింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి సంఘీభావం వ్యక్తం చేయడానికి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నెమరు గోమ్ముల వెంగళరావు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆయన, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ క్షణికమైన దుఃఖ సమయంలో తాను వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కొడకండ్ల మండల ఎఫ్ఎసిఎస్ డైరెక్టర్ తండా రమేష్, మొండ్రాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మచ్చ మల్లేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మచ్చ సాగర్, గ్రామ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, సుంచు యాదగిరి, మచ్చ శోభ, గుణగంటి వెంకటేశ్వరరావు, పసిలేటి సాయి, కోల అంజయ్య, మచ్చ ఉప్పలయ్య, తండ సోమయ్య పాల్గొన్నారు.



## హక్కుల కోసం గొంతెత్తిన స్వరం..అంబేద్కర్

-డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు

-బిజెపి పార్టీ మండల అధ్యక్షులు డి.చంద్రమౌళి



సంగెం,ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి): అంటరానితనం పై ఎక్కుపెట్టిన ఆయుధం దురహంకారం పై గొంతెత్తిన స్వరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు దామెఱుప్పుల చంద్రమౌళి అన్నారు.సోమవారం రోజున అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని,రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావాల్సిన అవసరాలను,హక్కులను తెలిపిన గొప్ప మహా నాయకుడు అని,ప్రజలకు రిజర్వేషన్లు,హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి యాదవ్,బెజ్జంకి శేషాద్రి,ఎం.డి.రహమతుల్లా,జక్కు చేరాలు యాదవ్,న్యాల రమేష్ యాదవ్,దోమల రవి యాదవ్,కుమారస్వామి యాదవ్,దాసరి నరేష్ యాదవ్,రెడ్డబోయిన సారమ్మ యాదవ్,వెంకన్న,నంద్యాల సతీష్,అవనగంటి సతీష్,శ్యామ్,వద్దే దేవేందర్ రెడ్డి,నరహరి సమ్మిరెడ్డి,అనిల్, పరికిస్వామి,సింగారపు శీను,రంగు రామస్వామి,బోగ కోటేశ్వర్,ఎల్లగౌడ్ ,ప్రభాకర్,గోపాల్,రాజు,మాజీ ఉపసర్పంచ్ రాజావీరు,పసునూరి అనిల్,వీరస్వామి,స్వాగత్ శేఖర్,రజనీకాంత్,హనుమకొండ స్వామి,సాయికృష్ణ, పాణి రంగరాజు కృష్ణ,మురళీధర్,శ్రీనివాస్,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



భూపాలపల్లి టౌన్,ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి): సోమవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ సాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతిని పురస్కరించుకొని వారి యొక్క విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి పని చేసినటువంటి గొప్ప వ్యక్తి అంటరానితనానికి కుల నిర్మూలలకై కృషిచేసిన మహోన్నతమైనటువంటి వ్యక్తి అదే విధంగా రాజ్యాంగంలో ప్రతి ఒక్క పౌరుడికి హక్కులను హక్కులను కల్పించిన వ్యక్తి అన్ని కులాల వారికీ రిజర్వేషన్లను కల్పించి ఉద్యోగ ఉపాధి రాజకీయాలలో స్థానం కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కేవలం దళిత వాడల్లోనే కాకుండా అన్ని కాలనీలలో విగ్రహాలను విగ్రహాలను ఏర్పాటు చేసే బాధ్యత అందరూ తీసుకోవాలని అదేవిధంగా ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి యొక్క ఆశయాలను కొనసాగిస్తూ వారి యొక్క అడుగుజాడలలో నడవాలని వారు మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో సురేష్ మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో కెల్లా దృఢమైన రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయులు..

-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు



పర్వతగిరి, ఏప్రిల్, 14 (ప్రజాజ్యోతి): పర్వతగిరి మండలకేంద్రం అల్లూరి సెంటర్లో అల్లూరి యువసేన సేవసమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి, పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత పటిష్ట మైన ప్రజాస్వామ్యానికి పునాది వేసి ప్రపంచంలో కెల్లా దృఢమైన రాజ్యాంగాన్ని నిర్మించిన బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న భారతదేశ ముద్దుబిడ్డ, భారతదేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహోన్నతమైనది అన్నారు. దేశంలో బడుగు బలహీన వర్గాలని తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ చిరస్మరణీయుడు,ఆయన చూపిన బాటలో నిరంతరంగా ముందుకు సాగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి యూత్ అధ్యక్షులు నాగుల రాజు, ఉపాధ్యక్షులు మాడుగుల అఖిల్, ప్రధాన కార్యదర్శి చీదురు శంకర్, పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముదురకోల నాగరాజు,మాజీ వార్డు మెంబర్లు నాగుల కుమారస్వామి, చీదురు తిరుపతి, చెన్నూరి కుమారస్వామి, నీరటి సంపత్, బోనగిరి దుర్గేష్, రమేష్, చిదురు మల్లేష్, యూత్ సభ్యులు ప్రదీప్, రాజు, శంకర్, ప్రకాష్, పృథ్వి, శ్రీకాంత్, రాహుల్, సారయ్య, మంత్రాల సాయిలు, పటేల్ నవీన్, మస్తాన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మన్న..పరామర్శ



సంగెం,ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి): మండలంలోని మొండ్రాయి,కుంటపల్లి,షాపూర్,వీఆరెన్ తండా,గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పెండ్లి కొమురమ్మ,చిర్ర బన్నీ,పూజారి రమేష్,వాసరి అరుణ్ కుమార్,గుగులోత్ సురేష్,కుటుంబ సభ్యులను పరకాల నియోజకవర్గ బీఆరెస్ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి చిత్ర పాటాలకు నివాళులర్పించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు అండగా ఉంటానని ఎవరు కూడా అధైర్య పడవద్దని భరోసానిచ్చారు. ధర్మారెడ్డి వెంట జిల్లా,మండల నాయకులు బీఆరెస్ కార్యకర్తలు,యూత్ నాయకులు ఉన్నారు.

## రాజ్యాంగ నిర్మాత భావితరాల ప్రదాత

## నాడు నేడు యువతకు స్ఫూర్తిదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



దోర్నకల్,ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి): డోర్నకల్ పట్టణంలో ముత్యాలమ్మ సెంటర్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాల సుమేర్ చంద్ జైన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి డా!!అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు కాల సుమేర్ చందు జైన్ మాట్లాడు తూజిభారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తులకు పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుంది అన్నారు. అణగారిన వర్గాలకి డాబిఆర్ అంబేద్కర్ ఆశాకిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు. దళితులందరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దీక్షను తీసుకొని మంచి మార్గంలో నడుస్తూ ఆయన చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఖాదర్ బాబా, ఏపూరి రమణయ్య, సుశీల్, మహేష్ జిరాక్స్ సెంటర్, రెడ్డబోయిన శంకర్, పనసారి ప్రవీణ్, ఫరీద్, దాసరి నాని,తార చందు, జర్పులరాము, భూక్యనంద, వంకుడొత్ సంజీవ, తదితరులు పాల్గొన్నారు...

## పలు షాపుల ప్రారంభోత్సవంలో సురేష్ నాయక్



కొడకండ్ల రూరల్,ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన మెడికల్, ఎలక్ట్రికల్ షాపులను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ప్రారంభించారు. నర్సింగాపురం మాజీ సర్పంచ్ శ్రీలత – సోమయ్య ల పల్లవి మెడికల్ స్టోర్, మండల కేంద్రంలో మల్లికార్జున ట్రేడర్స్ ఎలక్ట్రానికల్ శానిటైజర్ ను రిబ్బన్ కటింగ్ చేసి షాపులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాసు రం నరసయ్య, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్,కొడకండ్ల మాజీ ఎంపీటీసీ అందె యాకయ్య ,కొడకండ్ల అధ్యక్షులు రవీందర్, ఏఎంసీ డైరెక్టర్ యాకూబ్ నాయక్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**వర్ధన్నపేట ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత పటిష్ఠ మైన ప్రజాస్వామ్యానికి పునాది వేసి ప్రపంచంలో కెల్లా దృఢమైన రాజ్యాంగాన్ని నిర్మించిన బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి. భారతరత్న భారతదేశ ముద్దుబిడ్డ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సంధర్భంగా వర్దన్నపేట నియోజకవర్గ కేంద్రం అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన,టీడీపీ వర్దన్నపేట నియోజకవర్గం ఇంచార్జి చాడ మరియా( సురేఖ ), ఈ సందర్భంగా మాట్లాడ ంతూ... బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగం ద్వారా పౌర హక్కులు విధులు అనుభవిస్తున్న ప్రజలకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ వర్దన్నపేట నియోజకవర్గ ఇంఛార్జి గా నా హృదయ పూర్వక శుభాకాంక్షలు శుభాభినందనలు.గత 44 సంవత్సరాలుగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన అడుగు జాడల్లో నడుస్తున్న భారత దేశం లో ఏకైక పార్టీ తెలుగుదేశం, నాయకులు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ,ప్రారంభించగా దానికి కొనసాగింపుగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం లోని ఇతర నాయకులు కార్యకర్తలు..ఒక ఎస్సీ అయిన స్వర్గీయ జి ఎం సి బాలయోగిని లోక్ సభ స్పీకర్ గా చేయడమే కాకుండా, ఒక ఎస్ సీ మహిళ అయిన ప్రతిభా భారతి ని శాసనసభ స్పీకర్ గా,ఒక మైనార్టీ శాస్త్రజ్ఞులుఅయినా అబ్దుల్ కలాం ను రాష్ట్రపతిగా ఎస్సీ ఎస్టీ బీసీ ల కు అనేక మందికి రాజ్యాధికారం అందించిన పార్టీ టీడీపీచెప్పడమే కాదు చేసి చూపించిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓ మహనీయుడా...మరువబోము నీత్యాగం

- ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు
- దళిత,ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహణ
- అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు

**వెంకటాపురం ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి దళిత,ఆదివాసి సంఘాలు,పలు రాజకీయ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి,మిఠాయిలు పంచుకొని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.బెస్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కొమరం భీమ్ ఆదివాసి గ్రామంలో గోండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అధ్యక్షతన అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.దళిత నాయకులు మాట్లాడుతూ..భారతదేశానికి పూర్వ నామం జంబుద్వీపం.జాంబవుడు పరిపాలించిన దేశమే జంబుద్వీపం కాలక్రమేనా ఆది భారతదేశంగా రూపాంతరం చెందిందని తెలిపారు.భారతదేశానికి వలస వచ్చిన ఆర్యులు ఆశ్రయం కల్పించిన ఈ దేశ మూలవాసులను కుటిల బుద్ధితో లొంగదీసుకుని శూద్రులుగా,అతిశూద్రులుగా ముద్రవేశారని అన్నారు.అస్పృశ్యత కారణంగా చిన్నతనంలో అంబేద్కర్ ఎన్నో అవమానాలకు గురై అక్షరాన్ని ఆయుధంగా మలుసుకొని గొప్ప చదువులు చదివి



ప్రపంచ మేధావిగా గుర్తింపు పొంది,అజ్ఞాన అంధకారంలో మగ్గుతున్న బడుగు,బలహీన వర్గాల కోసం కుల,మత,వర్గ భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించి ప్రపంచమే గర్వించేలా భారత రాజ్యాంగాన్ని నిర్మించారని అన్నారు.దళితులు,అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ అగ్రవర్ణ రాజకీయ నాయకులతో యుద్ధమే చేసారని అన్నారు.అంబేద్కర్ మహనీయుడు దళితుల కోసం చేసిన త్యాగాలు అపారమైనవని,ఆయన కుల వివక్షతను వ్యతిరేకించి దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేశారని తెలిపారు.మహిళల సాధికారతకు ఎంతో కృషి చేశారని,భారత రాజ్యాంగంలో వారికి ప్రత్యేక హక్కులు,రిజర్వేషన్లు కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు.అంబేద్కర్ చేసిన త్యాగాల వల్ల దళితులు సమాజంలో ఈనాడు స్వేచ్ఛగా తిరుగుతూ ఒక గౌరవప్రదమైన స్థానాన్ని పొందగలుగుతున్నారని తెలిపారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చెప్పిన మాటలను గుర్తు చేశారు.దళితులు అగ్రవర్ణ పార్టీల రాజకీయ నాయకుల వద్ద బానిసలుగా మారకుండా ఆత్మగౌరవంతో బ్రతకాలని,రాజ్యాంగం ద్వారా మీకు ఓటు హక్కు అనే ఆయుధాన్ని కల్పించాను దాని ద్వారా నాప్రజలు ఈ దేశానికి పాలకులవుతారో,లేక పాలితులవుతారో మీరే తెలుసుకోండి.కలిస్తే గెలుస్తాం,విడిపోతే చెడిపోతాం అని అన్నారని తెలిపారు.అనంతరం ఆదివాసి నాయకులు మాట్లాడుతూ..అంబేద్కర్ అంటరానితనం,సామాజిక వివక్షతకు గురవుతున్న వర్గాలకు సమాన వాట,సామాజిక న్యాయం కోసం నిరంతరం శ్రమించిన దార్శనీకుడని కొనియాడారు.భారతదేశంలో స్వపరిపాలన అందివాలనే ఉద్దేశంతో రాజ్యాంగ రూపకల్పన చేశాడని,అందుకే ప్రతి ఆదివాసి ఏజెన్సీ ప్రాంతంలో తమ హక్కుల కోసం ప్రశ్నించే ధైర్యం వచ్చిందని తెలిపారు.దళిత, ఆదివాసీ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. దళిత,ఆదివాసి సంఘాలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏ ఆర్ కానిస్టేబుల్ మృతికి సంతాపం

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి**



**కొడకండ్ల రూరల్ ,ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి):** మండలంలోని నీలి బండ తండ గ్రామానికి చెందిన గూగులోతూ నీలా హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఏ ఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నా ఆమె కుటుంబ కలహాలతో ఆదివారం ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయిన విషయం తెలిసిందే... ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం వారి స్వగ్రామానికి వెళ్లి ఆమె చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , మొండ్రాయి గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,యూత్, సోషల్ మీడియా, నాయకులు పాల్గొన్నారు.

# దీక్షకుంటలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**నర్సంపేట,ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి):** నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో మాల మహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమ వారం ఘనంగా నిర్వహించుకున్నారు. డాక్ట ర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభి షేకం చేసిన సందర్భంగా నెక్కొండ మండల మాల మహానాడు కన్వీనర్, కో కన్వీనర్ కారు కరుణాకర్, పోనగంటి స్వామిరావు పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు మర్చిపోకుండా ఆయన ప్రజ లు ఆయనను దేవుడని కొలవాలని భారత రాజ్యాంగం నిర్మాణం కోసం ఆయన ఎన్నో త్యాగాలను చేసి బడుగు బలహీన వర్గాలకు కొరకు అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.. ఆయన జయంతిని ప్రపంచవ్యాప్తంగా పండుగలాగా బడుగు బలహీన వర్గాల ప్రజలు మేధావులు అంగరంగ వైభవంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకోవాలని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో జామండ్ల రంజిత్, కారు అనిల్, బొల్లెపల్లి విష్ణు, చీర కుమారస్వామి, సర్కిల్ రవి, చీపురు భాస్కర్, పోనకంటి ప్రశాంత్, పులి సుధాకర్, దునకన రఘుపతి, చీపురు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడి ఆశయాలు కొనసాగిస్తాం

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి**



**రాయపర్తి ,ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి):** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని, ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత,సామాజిక సంస్కర్త, భారతరత్న ,స్వర్గీయ డా,,బీ ఆర్ అంబేద్కర్ 135 వ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకొనీ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు మహనీయుడి ,సేవను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూసమాజంలోని అసమానతలనూ రూపుమాపీ మాతృభూమి శ్రేయస్సు కోసం విశేష కృషిచేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు,మహనీయుడి ఆశయాలను కొనసాగిస్తామని, సామాజిక న్యాయం, సమానత్వ సాధన కోసం ఆయన ఆదర్శాలనుఅనుసరించాలని, అంబే డ్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఎల్లుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గబ్బెట బాబు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డా బి.ఆర్ అంబేద్కర్ జయంతి

# ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి, ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి):** రాయపర్తి మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినభారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మైలారం నుండి రాయపర్తి మండల కేంద్రం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ లు, మహిళల కొలాటాలతో ఈ ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి .శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ జిల్లా నాయకులు.దళిత బహుజన నాయకులతో డా!!అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూజి భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్నిరూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు.అటువంటి మహనేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తులకు పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుంది అన్నారు.అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు.దళితులందరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దీక్షను తీసుకొని మంచి మార్గంలో నడుస్తూ ఆయన చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయక

## సామాజిక ఉద్యమ కెరటం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

-ఎంసిపిఐ(యు) జిల్లాకార్యదర్శి పెద్దారపు రమేష్

-ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**నర్సంపేట,ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):** ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సామాజిక ఉద్యమ కెరటం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఆయన స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని దేశాన్ని కాపాడుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో స్థానిక ఓంకార్ భవన్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశాన్ని మతం భాషా ప్రాంతం పేరుతో విచ్ఛిన్నం చేసి అధికారాన్ని కాపాడుకునేందుకు దోపిడి పాలకులు నిరంతరం ప్రయత్నిస్తున్నారని ఈ క్రమంలో అన్ని వర్గాలకు సమన్యాయం కోసం ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగాన్ని సైతం మార్చేందుకు బిజెపి మతోన్మాద పాలకులు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఎన్నో కలలుకని దేశాన్ని సామాజికంగా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాజ్యాంగాన్ని రచిస్తే అందు విరుద్ధంగా పాలకులు వివరిస్తూ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అలాంటి వారే మళ్లీ అంబేద్కర్ పేరు జపం చేయడం సిగ్గుచేటు అన్నారు. అంబేద్కర్ ఆశయాలను భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి రాష్ట్ర నాయకులు మందరవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర జిల్లా నాయకులు సుంచు జగదీశ్వర్ చంద్రయ్య రాజిరెడ్డి కొమురయ్య సావిత్రి నాగేష్ ఉదయ రవి మల్లికార్జున్ నరసయ్య పాల్గొన్నారు.

## ఘనంగా అభినవ బాంధవుడు అంబేద్కర్ జయంతి వేడుకలు

**చేన్నరావు పేటఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):** చెన్నారావు పేట మండలం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో అభినవ బాంధవుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో అరటి పండ్లు పంపిణీ చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి నరసయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమిరుద్దీన్ మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య మాజీ ఎంపిటిసి ధోని కమలమ్మ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్ కుమార్ ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు వట్టే తిరుపతిరెడ్డి పులిశేరు రాజేందర్ రవి నాయక్ వీరస్వామి,ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కుమార్ మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఫయాజ్ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల అశోక్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కన్నం సందీప్ , చిట్టె లింగయ్య కందిక సునీల్ పోలేపల్లి బిక్షపతి ము త్యం భద్రయ్య బాధవత్ వీరు నాయక్ చెవ్వ వెంకన్న కరుణాకర్ కోమురయ్య శ్రీని వాస్ రెడ్డి నారాయణరెడ్డి నర్సయ్య కరెడ్ల శివ అశోక్ రాజు రాకేష్ రమేష్ పాల్గొన్నారు.



## లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యం లో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి

**మరిపెడ,ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):** లంబాడీల ఐక్య వేదిక డోర్నకల్ నియోజక వర్గ మరిపెడ మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా బాబా సాహెబ్ చిత్రపటానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమ లో లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ పాల్గొని ఈ భారత దేశం లో ఉన్న గోర్ మాటీ బిడ్డలు ఎంతో రుణ పడి ఉన్నారు అని దానిని చెల్లించాల్సిన అవసరం మన పైన ఎంత అయిన ఉంది అని అన్నారు. ఇవ్వాళ ఎస్టీ నియోజక వర్గాల పేరుతో ఎమ్మెల్యే లు గా, ఎంపి లు గా తెలంగాణ లో పదవులు అనుభవించిన వారు అంబేద్కర్ ను విస్మరించి వారికి వ్యతిరేకంగా పని చేస్తూ ఆధిపత్య వర్గాల పార్టీ లలో ఉంటూ వారికి చెంచాలుగా వ్యవహరిస్తున్నారు అని తెలియ చేసారు. అలాగే మన పూజారి ల సంఘ నాయకులు బానోత్ సీతారాం నాయక్ మాట్లాడుతూ ఇవ్వాళ మనం లంబాడీలుగా,గోర్ మాటీ లుగా మనకు నచ్చిన మన గోర్ ధరమ్ కు సంబంధించిన గురువులకు అమ్మ వార్లకు పూజ లు నైవేద్యము పెట్టే అవకాశం కేవలం అంబేద్కర్ చలవే అని కొనియాడారు, అలాగే జిల్లా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మట్లాడుతూ ఈ రోజు ఉద్యోగస్తులు



గా మనం మన బాధ్యతను నిర్వర్తించ కుండా అంబేద్కర్ ను మోసం చేస్తున్నాము అని ఇప్పటికీ అయిన అంబేద్కర్ మార్గం లో నడిచి మనం మన ఋణం తీరుకోవాల్సిన బాధ్యత మన పైన ఉన్నది అని గుర్తు చేశారు. ఈ కార్య క్రమం లో ప్రభాకర్,నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరారంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



**బయ్యారం,ఏప్రిల్ , 14 (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని బయ్యారం మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ నందు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా దళితుల అభ్యున్నతి కొరకు ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని పొందిన 56 కుటుంబాల వారు స్వయం సమృద్ధి సాధించి,ఆర్థిక పురోగతి పొంది నేడు స్వతహాగా 56 కుటుంబాల వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృతజ్ఞతా భావంతో ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణను సోమవారం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామస్తులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. మేళ తాళాలతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. విగ్రహావిష్కరణ అనంతరం మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ ఆశయ సాధనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం వారు కూడా ఇబ్బంది పడకుండా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నిత్యం పయనిస్తూ దళిత కుటుంబాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా గౌరారం గ్రామంలోని 56 కుటుంబాల వారు స్వయం సమృద్ధి సాధించి ఆర్థికంగా పురోగతి పొంది,నేడు అందుకు కృతజ్ఞతగా డాక్టర్. అంబేద్కర్ విగ్రహాన్ని స్వయంగా ఏర్పాటు చేసుకోవడం అనేది గొప్ప విషయం అని అన్నారు. ఆనాడు దళితుల అభ్యున్నతి కొరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద గౌరారం గ్రామంలో 56 కుటుంబాల వారికి అందించి వారికి ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని అన్నాడు. ఎన్ని ఇబ్బందులు అవాంతరాలు ఎదురైనా ఎక్కడ వెనుకకి తగ్గకుండా విగ్రహావిష్కరణలో విజయం సాధించడం సంతోషకర విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేష్,గంగుల సత్యనారాయణ దేవి వెంకన్న,వజ్జా భద్రయ్య,ఏనుగుల ఐలయ్య,రేఖ యాకయ్య,బానోత్ శీను,పాటి రేణుక,నెమలి ధనలక్ష్మి,తాటి వెంకన్న,యదనాల మహేశ్వరి, పరుచూరి వెంకటేశ్వర్లు,పూల వీరన్న,బద్దిపూరి వీరన్న,గుర్రం మురళి,కందుకూరి సుధాకర్, నిరుడు రవీందర్, పేరం నరేష్,గంగుల హరిప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేయాలి

**సోతుకు ప్రవీణ్ సిపిఐ పట్టణ కార్యదర్శి**

**ఘనంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**భూపాలపల్లి టౌన్,ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):** భూపాలపల్లి పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు. అంబేద్కర్ ఎంతో కష్టపడి, ఎన్నో అవమానాలను ఎదుర్కొని భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారు అని అన్నారు. అంబేద్కర్ ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి కోరారు. ప్రపంచ మేధావిలో అంబేద్కర్ ఒకరు అని, కొంతమంది మనువాదులు అంబేద్కర్ దళితులకే మాత్రమే న్యాయం చేసాడని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ అందరి వాడని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అందరికీ సమన్యాయం చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని కాకుండా మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయడంలో ముందుకు సాగుతుందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, మరాఠి కాంతారావు, యాకుబ్ పాషా పీకరవి,రవీందర్,అజయ్, శేఖర్, పొన్నగంటి లావణ్య, గోలి లావణ్య, సంధ్య, స్వరూప, స్వప్న, పద్మ,భారతి, పాల్గొన్నారు.



## అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డా" బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు



**మహాముత్తారం ఏప్రిల్ , 14 (ప్రజాజ్యోతి):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దళితుల ఆరాధ్య దైవం భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల అధ్యక్షులు రామగిరి రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం రాజు, మండల కమిటీ నాయకులు పంగ సురేష్, పులియాల రాంబాబు, పంగ సురేందర్, రేణికుంట్ల సంతోష్, పులియాల సురేష్, వావిళ్ళ మధుకర్, రామిళ్ల సురేష్ పాల్గొన్నారు.

# మతోన్మాదుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడాలి

**-సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు**

**నర్సంపేట,ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది.
ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ..
భారతదేశ ప్రజలందరికీ అన్ని రంగాలలో సమాన హక్కులు పొందుటకు, అన్ని తరగతుల వారికి ఆర్థిక ,రాజకీయ, సామాజిక న్యాయం చేకూర్చుటకు అంబేద్కర్ తన మేధస్సును ఉపయోగించి రాజ్యాంగాన్ని రచించారని తెలియజేశారని అన్నారు కుల వివక్షత, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలకు అంబేద్కర్ గురయ్యారని ఇటువంటి రుగ్మతలకు భారత దేశ ప్రజలు గురికాకూడదని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు అందజేశారని కానీ బిజెపి ప్రభుత్వం మనువాదాన్ని మరల



తీసుకొచ్చి ప్రజల మధ్య వివక్షతలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తుందని అటువంటి ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలోసిపిఎం జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు కంది కొండ రాజు, ఇప్ప సతీష్, కలకోట అనిల్, వజ్జంతి విజయ, ఉదయగిరి నాగమణి,పట్టణ నాయకులు జగన్నాధం కార్తీక్,బి లక్ష్మి గణిపాక విలియం కేరి, సింగారపు బాబు, దాసరి నరేష్ లక్క రాజు, పైస గణేష్, మోలుగురి రాజు, యాకయ్య, ఐటిపాముల వెంకన్న,ఎల్లయ్య, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి



**– తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకుడు**
**బొమ్మకంటి రమేష్ వర్మ**

**ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి)**
భారత దేశంలో అన్ని వర్గాల కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకుడు బొమ్మ కంటి రమేష్ వర్మ అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవల్సిన అవసరం ఉందని,మనందరం మేల్కొనక పోతే మళ్లీ పాత రోజులు వచ్చే అవకాశం ఉందని గుర్తుచేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను అధికారులు, ప్రభుత్వం పంపిణీ చేసి విద్యార్థులకు జ్ఞానాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**మహాముత్తారం,ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
మండలంలోని స్తంభంపల్లి పీకేలో భారతీయ రాజకీయవేత్త సంఘసంస్కర్త భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుర్రి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ పరిపాలనకు అవసరమైన రాజ్యాంగాన్ని రచించడం కాకుండా సమాజంలో నిరుపేద అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంబేద్కర్ అంకితం చేశారని కొనియాడారు. ఇటువంటి మహనీయుని సేవలను గుర్తుచేసుకొని ఆయన ఆశయాలను సాధించడానికి అహర్నిశలు కృషి చేయాలని పేర్కొన్నారు. ఓటు హక్కు అనే ఆయుధాన్ని అందించి ప్రశ్నించే తత్వాన్ని నేర్పించిన మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అను పెరగని కృషి చేసిన మహానుభావుడు. కార్మికులకు న్యాయమైన వేతనాలు సురక్షిత పని వాతావరణం కోసం చట్టాలు రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో స్తంభంపల్లి పీకే ఫీల్డ్ అసిస్టెంట్ మానేటి సారయ్య .మేడిపల్లి సతీష్. ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా డా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మహాముత్తారం,ఏప్రిల్ , 14 (ప్రజాజ్యోతి):**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం డా అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల్పించారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ మాడ్లడుతూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుంటే ప్రతి ఒక్కయువతీ, యువకుడు తమ జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని తెలిపారు. అంబేద్కర్ లో ఉన్న దేశభక్తిని నేటి యువతరం కొంతైనా అలవర్చుకుంటే దేశ పునర్మిర్మాణం త్వరితగతిన సాధ్యం అవుతుందని ఆశభావం వ్యక్తం చేశారు. అలాగే అంబేద్కర్ ను అవమానపరిచినటువంటి పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని విమర్శించారు. మోడీ ప్రభుత్వం వచ్చాక పార్లమెంట్లో అంబేద్కర్ ను గౌరవిస్తూ అంబేద్కర్ విగ్రహం కట్టించడం జరిగిందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపేట గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలు



**చెన్నారావుపేటఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
చెన్నారావు పేట మండలంలోని పాపయ్య పేట గ్రామంలో సోమవారం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కన్నం వెంకన్న ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సెంటర్లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నా ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న మాట్లాడుతూ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, అధ్యాపకులు, సంఘ సంస్కర్త, తత్వవేత్త బహుభాషా కోవిదుడు, సామాజిక చైతన్యం కోసం అహర్నిశలు పోరాటం చేసి రాజకీయ నాయకుడిగా ప్రజల మధ్యలో నిలిచిన డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. యువకులు అంబేద్కర్ గొప్పతనం తెలుపుతూ: అంటరానితనం, కుల నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా విధులు నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల కోసం నిరంతరం పాటుపడ్డారు. రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించి సమాజంలో అన్ని వర్గాల ప్రజలందరికీ సమన్యాయం ఉండాలని కోరారు. హరిబాబు రాకేష్ యాకూబ్ సందీప్ వెంకన్న దిలీప్ ప్రకాష్ అశోక్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబెడ్కర్

**-అంబెడ్కర్ అందరికీ స్ఫూర్తిదాయకం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట,ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి):**
భారత రాజ్యాంగ రూపశిల్పిగా బహుముఖ ప్రజ్ఞశాలిగా నిరాజనాలు అందు కుంటున్న మహనీయులు ఆయన మనకు అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూన్నా,నేడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం లోని అంబేద్కర్ సెంటర్ నందు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ:**
డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,యువకులు,ప్రజా సంఘాల నాయకులు, మహిళలుపాల్గొన్నారు.

## డా" బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు



**మహాముత్తారం ఏప్రిల్ 14. (ప్రజాజ్యోతి):**
భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరిం చుకొని సోమవారం తహశీల్దార్ కార్యాల యంలో తహశీల్దార్ శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం



కొడకండ్ల రూరల్,ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి): అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం అని కొడకండ్ల మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ రావు అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని రామవరం గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి సిందే రామోజీ రావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామోజీ రావు మాట్లాడుతూ..ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతిగాంచిన గొప్ప గొప్ప యూనివర్సిటీల్లో విద్యను అభ్యసించి విద్యావేత్తగా ఇతర విదేశాల్లో తాను విశాలవంతమైన జీవితం గడుపుతూ, ఎంతో సంపద సంపాదించే అవకాశం ఉన్న ఏ ఒక్కరోజు కూడా అంబేద్కర్ తన జీవితం, సంపద గూర్చి ఆలోచించలేదన్నారు. తాను చదివిన చదువు, తన మేధస్సు, తన ఆలోచనలను అన్ని కూడా భారత దేశ ఖ్యాతిని పెంచుతూ, భారతీయుల అభ్యున్నతికి ఉపయోగపడాలని అనుకున్నాడు తప్ప ఏ ఒక్క రోజు కూడా తన ఎదుగుదలను ఆలోచించలేదని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆ రోజు ఆ విధంగా ఆలోచించాడు కాబట్టే ఈ రోజు భారతదేశం అనేది ప్రపంచదేశాల్లో అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒక్కటిగా గుర్తింపు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ జిపిసి చైర్మన్ గాంధీ నాయక్ ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ మేటి సోమరాములు మాజీ మండల్ రైతు కోఆర్డినేటర్ దీకొండ వెంకటేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశ గాని సతీష్ గౌడ్, మాజీ సర్పంచులు శిరీష మల్లేష్ దరావత్ మహేష్ నాయక్ సోమాని కొడకండ్ల టౌన్ పార్టీ అధ్యక్షులు వెంకటనారాయణ నరసింహస్వామి తో పాటు ప్రజా, కుల సంఘాలు, నాయకులు ,పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

-టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి అశోక్




వరంగల్ సిటీ, ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమ వారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ సమాజంలోని దురాచారాలపై మూడాచారాలపై, అస్పృశ్యతపై అంబేద్కర్ అలుపులేని పోరాటం చేశారని, సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేశారని భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించాడని అన్నారు. నేటికీ ఆయన రచించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే ఇవాళ బడుగు బలహీన వర్గాలు రిజర్వేషన్ ఫలాలు అందుకుంటున్నారని విద్యారంగంలో, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ద్వారా ఉన్నత స్థానానికి ఎదిగారని కానీ నేటి పాలకులు అవన్నీ కాల రాయాలని చూస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అన్నారు. ఘనంగా కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి ఉస్మానియా విద్యార్థి కెరటం, విప్లవ యోధుడు కామ్రేడ్ జార్జిరెడ్డి మతోన్మాద శక్తులపై పోరాడుతూ అసువులు బాసారని సోమవారం వారి వర్ధంతి సందర్భంగా వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలుపుతూ వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు యు. అశోక్, ప్రధాన కార్యదర్శి ఈ. వీరస్వామి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి కె. భోగేశ్వర్, పూర్వ జిల్లా అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, ప్రసాద్, ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు అజయ్ బాబు, మండల నాయకులు కృష్ణ, నాగేశ్వరరావు, హరి ప్రసాద్ ఉంపాల్గొన్నారు.

# కోనాపురం గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చెన్నారావుపేట: ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి): చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామానికి చెందిన యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, అధ్యాపకులు, సంఘ సంస్కర్త డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. యువకులు అంబేద్కర్ గొప్పతనం తెలుపుతూ: అంటరానితనం, కుల నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా విధులు నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల కోసం నిరంతరం పాటుపడ్డారు. రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించి సమాజంలో అన్ని వర్గాల ప్రజలందరికీ సమన్యాయం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఎడ్ల మంజుల-నారాయణరెడ్డి, మాజీ



సర్పంచ్ కాసుల శోభ-తిరుమలేశ్, మాజీ వర్డ్ మెంబర్ చిలువేరు చిరంజీవి, పసునూటి అనిల్, జన్ను రవీందర్, మైదాం రాకేశ్, చిలువేరు నగేశ్, బుర్రి అనిల్, మైదాం రాజేశ్, ఈసంపెల్లి సందీప్, విక్రమ్, ప్రభాస్, చిలువేరు ప్రవీణ్, నాగరాజు, జన్ను వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కుల పరక్షణకై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలి

-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న



మరిపెడ,ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి): దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు ఉండాలని అన్ని తరగతుల వారికి రాజకీయ ,ఆర్థిక,సామాజిక రంగాలలో అభివృద్ధి చెందాలని వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకుపోవ డానికి రిజర్వేషన్ వ్యవస్థను తీసుకొచ్చిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అన్నారు. సోమవారం సిఐటియు మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గెస్ట్ హౌస్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవా లను ఘనంగా నిర్వహించారు .ఆయన చిత్రపటాని కి పూలమాలవేసి అనంతరం కొండ ఉప్పలయ్య అధ్యక్షుడు జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న పాల్గొని మాట్లాడు తూ ప్రపంచ మేధావులలో ఒకడిగా ఉండి విజ్ఞానాన్ని పంచిపెట్టిన గొప్ప విజ్ఞాన వేత్త అన్నారు. కుల వివక్ష అంటరానితనం సామాజిక న్యాయం వంటి రుగ్మతు లపై పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు అంబేద్కర్ అన్నారు. కార్మిక శాఖ మంత్రిగా పనిచేసి కార్మికుల అభ్యున్నతి కోసం శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని చట్టసభలలో పోరాటం చేసి కార్మిక హక్కు ల కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప త్యాగశీలి అంబేద్కర్ అన్నారు. దేశంలో మను వాద ఆధిపత్య శక్తులు అంబేద్కర్ జాతి నాయకు డిగానే ప్రచారం చేస్తున్నా యని అంబేద్కర్ జాతీయ స్థాయి నాయకులుగా ఎదిగి అనేక కీర్తి ప్రతిష్ఠ పొందిన మహానేత అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ జయంతి 125 వ జయంతి సందర్భంగా ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ విజ్ఞాన దినంగా ప్రకటించింది అన్నారు. ప్రపంచమంతటా ఆయన ప్రతిష్ఠత పెరు గుతుంటే ఓర్వలేని మతోన్మాద శక్తులు అంబేద్కర్ విగ్రహాలకు నిప్పిపెట్టే నీచమైన పనులు చేయడం మానుకోవా లన్నారు. బ్రిటిష్ కాలంలోనే పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్డ్ లను తీసుకువచ్చి వాటిని అమలు చేసే ప్రయత్నం ముమ్మరం చేస్తుందని కార్మికులను బానిసలుగా చేసే ఈ చర్య కార్పొరేట్ మతోన్మాద వ్యవస్థకు అనుకూలమైన పునాదిని ఏర్పరుస్తుందన్నారు. ఈ లేబర్ కోర్డ్ల వల్ల కార్మిక హక్కుల్ని లేకుండా కార్మిక సంఘాలు లేకుం డా బిజెపి చేస్తుందన్నారు. లేబర్ కోర్డ్ లరద్దు కోసం సమాన పనికి సమాన వేతనం సామాజిక న్యాయ సాధన 8 గంటల పని విధానం కోసం మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు సురబోయిన బిక్షం బొడ్డు వెంకన్న, అల్వాల మల్లేశం, బానోత్ మల్సూరు,జనక సైదులు ,కామెళ్ల వెంకన్న,భాషాపంగు ముత్తయ్య సుంకర వెంకన్న, బాబాజీ గూడెం ఎల్లయ్య,బల్లెం పాపయ్య, షేక్ పాషా మల్లయ్య పాల్గొన్నారు.

## బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి): రాయపర్తి మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినభారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మైలారం నుండి రాయపర్తి మండల కేంద్రం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ లు, మహిళల కొలాటాలతో ఈ ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి .శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ జిల్లా నాయకులు. దళిత బహుజన నాయకులతో డా!!అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావుమాట్లాడుతూ భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తులకు పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుంది అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు. దళితులందరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దీక్షను తీసుకొని మంచి మార్గంలో నడుస్తూ ఆయన చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



వాజేడు, ఏప్రిల్ , 14 (ప్రజాజ్యోతి): అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా వాజేడు మండల విద్యా వనరుల కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంఈఓ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ అంబేద్కర్ అడుగు జాడలో నడుస్తూ... ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలని ప్రజలను కోరారు. విద్యాశాఖ మండల సమన్వయకర్త నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు - డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ నాయకులతో కలిసి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని గౌరవించింది నరేంద్ర మోడీ ప్రభుత్వం అని, అంబేద్కర్ గొప్పతనం ముందు తరాలకు తెలియాలని వారి జీవితానికి సంబంధించిన ఐదు ముఖ్యమైన ప్రదేశాలను బిజెపి ప్రభుత్వం పంచ తీర్థాలుగా ఏర్పాటు చేశారని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ ఆశయాలను సహకారం చేయడం కోసం బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని భారతదేశంలో అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టడం జరిగిందని గుర్తుచే శారు. అంబేద్కర్ ఆలోచన విధానాల తో భారతదేశ ముందుకు వెళ్లాలని పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం జరిగి ంది అని తెలియజేశారు. అంబేద్కర్ ఒక బడుగు బలహీన వర్గాలకే కాకుండా అన్ని కులాలు అన్ని మతాలు అన్ని వర్గాలకు చెందినవారని తెలియజేశారు. ఈ దేశంలో అంబేద్కర్ ఆలోచన విధానంతో, వారి ఆశయాలను సహకారం చేయడం కోసం భారతీయ జనతా పార్టీ ఎప్పటికీ పనిచేస్తుందని తెలియజేశారు. ఈరోజు కూడా అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తం గా ఉత్సవాలను ఘనంగా నిర్వహి స్తుంద ని తెలియజేశారు. అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డెపల్లి నరసింహారాములు, పార్లమె ంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, ఖానాపూర్ మాజీ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ గంగిడి మహేందర్ రెడ్డి, పొదిల్ల రాంచంధర్, బిజెపి సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, శీలం సత్యనారాయణ, కూనమళ్ళ పృథ్వీరాజ్, పట్టణ ఎస్సీ మోర్చా అద్యక్షులు కేశపాక బాబు, బీజేవైఎం జిల్లా నాయకులు కొంకిసా విగ్నేష్,జిల్లా మహిళా నాయకురాలు సూత్రపు సరిత, మార్త సంధ్యారాణి, నర్సంపేట నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరినర్సంపేట్ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి రాము, బీజేవైఎం పట్టణ



అధ్యక్షులు తప్పెట్ల సతీష్,బీజేవైఎం ఖనాపురం మండల అధ్యక్షులు ఆకుల హేమంత్, ఖానాపూర్ మండల సీనియర్ నాయకులు యాకస్వామి,నారల్లపురం పాపయ్య, కొరటాల శీను, సహదేవ్, బీజేవైఎం కానాపురం మండల అధ్యక్షులు ఆకుల హేమంత్,గోలి యుగేందర్, బుసాని సుదర్శన్, కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్,పొనుగోటి రవీంద్రాచారి, కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ సింగ్, కందికొండ శీను, కందికొండ ప్రభాకర్,సామల ప్రవీణ్, చిలువేరు అన్వేష్, వేల్పుల విక్రమ్, పురాని దేవేందర్, తుత్తూరు రమేష్, మండవ నరేష్, బూంది కిరణ్, ఖలీల్, బిజెపి జిల్లా నాయకులు, మండల నాయకు లు, యువ మోర్చ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, సన్నిహితులు, పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన....

**హక్కుల కోసం గొంతెత్తిన స్వరం..అంబేద్కర్**

**-డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు**

**-బీజేపీ పార్టీ జిల్లా కౌన్సిలర్ నెంబర్ వ్యాస లక్ష్మీనారాయణ**



**దోర్నకల్,ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
అంటరానితనం పై ఎక్కుపెట్టిన ఆయుధం దురహంకారం పై గొంతెత్తిన స్వరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బీజేపీ పార్టీ జిల్లా కౌన్సిలర్ నెంబర్ వ్యాస లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం రోజున అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కార్యకర్తలతొ కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి యొక్క జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 వరకు వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో, జిల్లా కేంద్రంలో, నియోజకవర్గ కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తిగా ఈ దేశాన్ని ప్రధాని మోదీ మరింతగా ముందుకు తీసుకెళ్తున్నారని, ఆయన ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన సాగుతోందని చెప్పారు. ఈ దేశంలో ఆర్థిక అసమానతలు పోయి సమానత్వం సిద్ధించాలని, ఇందులో భాగంగానే స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్ళు పూర్తయ్యే నాటికి.. అంటే 2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్యంతో ముందుకు వెళున్నారని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 74 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఏడాది అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషదాయకమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ఈ దేశంలో అంబేద్కర్ లక్ష్యాలు, ఆకాంక్ష నెరవేరాలని, అంబేద్కర్ స్ఫూర్తిని అందరూ గుండెల్లో నింపుకోవాలని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని,రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావాల్సిన అవసరాలను,హక్కులను తెలిపిన గొప్ప వ్యక్తి అని,ప్రజలకు రిజర్వేషన్లు,హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఇక అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. టౌన్ అధ్యక్షుడు దేవసింగ్ నాయక్, మండల అధ్యక్షుడుగణేష్ నాయక్ , మాజీ మండల్ ప్రెసిడెంట్ బాసాని నాగేశ్వరావు, జిల్లా కౌన్సిల్ మెంబెర్ రాయల రాంబాబు , మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు రెహ్మాన్ ,మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ గఫ్ఫార్,జయరాజ్ ,హర్షవర్ధన్ ,విజయ్ ,అనిల్ ,రవి,బిందు,సురేష్ , అశోక్,హతియా బిజెపి కార్యకర్తలు తదితర పాల్గొన్నారు .

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు

**-నాగారం యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత**



**వాజేడు, ఏప్రిల్ , 14 (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని వాజేడునాగారం గ్రామానికి చెందిన యాలం హనుమంతరావు అనే వ్యక్తికి యాక్సిడెంట్ జరిగి పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు హనుమకొండలోని అజార హాస్పిటల్ కు తీసుకువెళ్లగా పరీక్షించిన వైద్యులు ఐసీయూలో అడ్మిట్ చేసుకొని అతని చికిత్సకు 8 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలపడ ంతో ఆ కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితి బాగలేదని గమనించిన వాజేడునాగారం యూత్ సభ్యులందరూ ఇంటింటికి తిరిగి 55వేల రూపాయలు వసూలు చేసి హనుమ ంతరావు కుటుంబానికి ఆర్థిక సహాయంగా సోమవారం అందజేశారు. మానవత దృక్పథంతో దాతలు యాలం శ్రావణి అనే వ్యక్తి ఫోన్ పే నెంబర్ 7036716081 కు ఆర్థిక సాయం చేయాలని ఆ నిరుపేద కుటుంబ సభ్యులు కోరారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దీక్ష చేపట్టిన తూర్పు జర్నలిస్టులు

**-జర్నలిస్టుల కనీస హక్కుల కోసమే మా ప్రయత్నం**
**-పాలకుల హామీల మేరకు డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించాలి**
**-ముక్తకంఠంతో తెలిపిన తూర్పు జర్నలిస్టులు**
**-దీక్షకు సంఘీభావం తెలిపిన తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, భాజపా జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ఇతర ప్రజాప్రతినిధులు**

**వరంగల్ సిటీ, ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ తూర్పు నియోజకవర్గ జర్నలిస్టులు పోరుబాట పట్టారు. తూర్పు నియోజక వర్గ పరిధి దేశాయిపేట లక్ష్మీ టౌన్షిప్ లో గల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. జర్నలిస్టు యూనియన్ సంఘాలకు అతీతంగా కూడు, గూడు మరియు జర్నలిస్టుల హక్కుల కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బిఆర్ఎస్, బీజేపీ నాయకుల మద్దతుతో పాటు ఎవరు కలిసొచ్చినా స్వాగత్తిస్తామని తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు ముక్త కంఠంతో తెలిపారు. సోమవారం ఉదయం వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి బైక్ ర్యాలీతో దీక్షా శిబిరానికి చేరుకొని మరణించిన జర్నలిస్టులకు నివాళులు అర్పించి దీక్ష ప్రారంభించడం జరిగింది. నిరాహార దీక్షలో బిఆర్ఎస్, బిజెపి మరియు జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా నిత్యం ప్రజా సమస్యలపై ప్రభుత్వాలకు నివేదిస్తూ అక్షర పోరాటం చేసే జర్నలిస్టులు ఆకలి కేకలు పెడుతున్నారు. ఎంతో మంది జర్నలిస్టులు సొంత ఇంటి కల నెరవేరకుండానే మరణించడం జరిగింది. వారి కుటుంబాలు రోడ్డున పరిస్థితి పడ్డ పరిస్థితి ఏర్పడింది. దాన్ని దృష్టిలో ఉంచుకొని వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు సాధించే వరకు శాంతియుత న్యాయ పోరాటం, నిరసన దీక్షలు చేస్తామని అందులో భాగంగా సోమవారం, మంగళవారం, బుదవారం మూడు రోజుల దీక్షలు ఉంటాయని తెలిపారు. ఈ న్యాయ పోరాటం జర్నలిస్టుల దీక్షలో తప్పుడు ప్రచారం చేయడం హేయమైన చర్యగా పరిగణలోకి తీసుకుంటామని, కనీస హక్కుల సాధన పోరాటంలో రాజకీయ రంగు కావాలని అంటిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జర్నలిస్టుల హక్కుల కోసం కలిసోచ్చే పార్టీలకు యూనియన్లకు అతీతంగా స్వాగతిస్తున్నామని అసత్య ప్రచారాలు బురదజల్లే ఆలోచనలు మానుకోవాల ని కొందరి నాయకులకు దీక్ష శిభిరం నుండి సూచించారు. మా ప్రయత్నం ఫ్లాట్లు, డబుల్ బెడ్రూమ్స్, కనీస హక్కులు సాధన కోసమేనని అందులో ఎక్కడ పదవులు, అధికారం లేదని తేల్చి చెప్పారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేపడతా..

**– తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి కేటీఆర్ మరియు రాష్ట్ర జర్నలిస్టు యూనియన్ నాయకుల సమక్షంలో గత ప్రభుత్వ హయాంలో వరంగల్ తూర్పు జర్నలిస్టులకు 200 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను దేశాయిపేట లక్ష్మీ టౌన్షిప్ లో కేటాయించి ప్రారంభం చేయడం జరిగింది. ఎన్నికల తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వము ఎక్కడ బిఆర్ఎస్ నాయకులకు పేరు వస్తుందన్న అక్కసుతో జర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వకుండా పక్కన పెట్టడం జరిగింది. ఇప్పటికైనా ఇలాంటి జీతభత్యాలు లేకుండా నిరుపేద జీవనం సాగిస్తున్న తూర్పు వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆమరణ నిరాహార దీక్షకు సైతం పూనుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తాం

**– బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్**

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని గంటా రవికుమార్ అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టులకు సరైన గుర్తింపు లభించడం లేదని వాపోయారు. జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని లేకుంటే వరంగల్ కలెక్టరేట్ ముట్టడికి పూనుకుంటామని గంట రవికుమార్ హెచ్చరించారు. సుమారు వందమంది జర్నలిస్టులు పాల్గొన్నారు. 32b

## భారత రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు




**గణపురం ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
గణపురం మండలం బస్వరాజుపల్లి గ్రామంలో ప్రపంచ మెదవి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్అంబేద్కర్ గారి 134 జయంతి వేడుకలు కుక్కముది కుమారస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి ఫోటోకు పూలమాల వేయడం సీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ గండు రమేష్ మాజీ ఎంపీటీసీ జంగిలి సుధాకర్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షుడు కట్ల మల్లయ్య బానోత్ మధుకర్ . బాణోతు సదర్లల్. బాణోత్ సురేందర్ . గట్టు రమేష్ కుక్కమూడి రమేష్. మిట్ట కుమారస్వామి. మట్టవాడ నవీన్. గుండా సంపత్ అజ్మీరా రాజు. పైసా విజేందర్ బూడిది సారయ్య. పిట్టల సంతోష్. అల్లం బాబు జంగిలి నర్సింగం ఆదిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం..

- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ
- అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ కరపత్రాన్ని ఆవిష్కరించిన మంత్రి...
- ఈ నెల 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు...



**వరంగల్, ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ విభాగం ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్ని మాపక వారోత్సవాల నేపథ్యం లో వరంగల్ జిల్లా ఆధ్వర్యం లో రూపొందించిన పోస్టర్ (గోడ పత్రిక) పాంప్లెంట్ (కరపత్రం) ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య వంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఒక అతి చిన్న నిప్పు రవ్వను అలక్ష్యం చేసినా అది మనకు అతి ఘోరమైన ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలిగించవచ్చుని, దేశసంపద ధ్వంసం కావచ్చుని కాబట్టి అగ్ని విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని సూచించారు. ఏదైనా అగ్ని ప్రమాదము సంబంధించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టాన్ని అరికట్టొచ్చని ముఖ్యంగా గృహిణులు దేవుని వద్ద దీపాలు పెట్టే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, షాపింగ్ మాల్స్ హాస్పిటల్స్ ఇండస్ట్రీస్ లలో అగ్నిమాపక విభాగం వారు జాగ్రత్తలను సూచిస్తారని నిర్మాణాలు చేపట్టే క్రమంలో ఖచ్చితంగా వారు సూచించే పద్ధతులను పాటించాల్సి ఉంటుందని అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు దాన్ని అరికట్టడానికి ఫైర్ ఫైటింగ్ వంటి ప్రక్రియల ద్వారా అగ్ని కీలలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపడతారని అన్నారు. వేసవి కాలం నేపథ్యం లో అగ్ని ప్రమాదాలు సంబంధించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఇందుకు సంబంధించి అగ్నిమాపక విభాగం వారు రూపొందించిన కరపత్రాలు గోడపత్రాల ద్వారా ప్రజలు అవగాహన పొంది ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కార్పొరేటర్ లు ప్రవీణ్ కుమార్, భోగి సువర్ణ, సురేష్, దిడ్డి కుమారస్వామి, డిఎఫ్ఓ కే వి సతీష్ కుమార్, ఎస్ఎఫ్ఓ రాజేశ్వర్ రావు, జమేధార్ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గణపురం ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బొల్లి బాబు మాదిగ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, కళాకారుడు కవి గాయకుడు ఇంజపెల్లి శ్రీనివాస్ కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సైదులు మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవఅధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దూడపాక పున్నం డీలర్ దూడపాక శ్రీనివాస్ తిక్కరాధాకృష్ణ దూడపాక దుర్గయ్య వికలాంగుల సంఘం అధ్యక్షులు సున్నాయిల వెంకటేష్ ఎల్కేటి సాంబయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ లాదల బిక్షపతి ఆలూరి రాజు ఇంజపెల్లి శంకర్, ముప్పిడి శంకర్ పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాలతో మార్మోగిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం
- స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ
- గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర
- మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- మహాత్మాగాంధీ, అంబేద్కర్ ల గౌరవాన్ని, రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం.



**స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ రిపోర్టర్, ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
భారత రత్నా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన గొప్ప రాజ్యాంగం వల్లనే భారత దేశంలో నేటికి ప్రజాస్వామ్యం పదిలంగా ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఏఐసిసి, పిసిసి ఆదేశాల మేరకు నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి, జిల్లా కోఆర్డినేటర్ లకావత్ దన్వంతి తో కలిసి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ జెండా చేత పట్టుకొని పాదయాత్ర నిర్వహించారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డా. బి ఆర్ అంబెడ్కర్ భారత దేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అని పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయాల్లో అందరికీ సమాన అవకాశాలు అందించడానికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలియజేసారు. రాజ్యాంగ కల్పించిన రిజర్వేషన్లుతో నే నేను ఈ రోజు ఉపముఖ్యమంత్రి స్థాయికి ఎదగగలిగానని వెల్లడించారు. రిజర్వేషన్ల వల్లనే మనందరికి సమాన అవకాశాలు లభిస్తున్నా యన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులు మన అందరి ఆరాధ్యదైవం డా. బిఆర్ అంబెడ్కర్ అని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ అంబెడ్కర్ ని ప్రపంచ మేధావిగా గుర్తిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంబెడ్కర్ ని ఆ స్థాయిలో గుర్తించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాదాన్ని, కుల వ్యవస్థను పాటిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నది కాబట్టే అంబెడ్కర్ ని గొప్ప నాయకుడిగా చూడలేకపోతున్నారని అన్నారు. భారత దేశంలో రోజు రోజుకు దళితుల పైన, బడుగు బలహీన వర్గాలపైన, మహిళల పైన, మైనార్టీల పైన దాడులు పెరుగుతున్నాయని, గాంధీ గారిని, అంబెడ్కర్ ని అవమానిస్తున్నారని ఇది దేశానికి ఎంత మాత్రం మంచిది కాదని సూచించారు. అందుకే కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీ కారం చూట్టారని స్పష్టం చేశారు. ఆంగ్లేయులతో అహింసా పద్దతిలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయులు మహాత్మా గాంధీ గారికి దేశంలో ఈ రోజు అవమానం జరుగుతుందని, ఇది చాల దుర్మర్గమైన చర్య అన్నారు. బాపు వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం ఫరడ విల్లుతుందని ప్రజలకు చెప్పేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అంబెడ్కర్ పట్ల బీజేపీ ప్రభుత్వం అవమానించే విధంగా వ్యవహరిస్తోందన్నారు. శ్రీరాముడు అందరికీ దేవుడే కానీ దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన అంబెడ్కర్ కూడా మాకు దేవుడని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళిత, పేద వర్గాల వ్యతిరేక ప్రభుత్వమని ఆరోపించారు. రాజ్యాంగంలోని రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. అంబెడ్కర్ రచించిన రాజ్యాంగంపై దాడి జరుగుతుందని దీనికి వ్యతిరేకంగా మనమందరం కలసి కట్టుగా కేంద్ర ప్రభుత్వ విపరీత వైఖరిని తిప్పికొట్టాల్సిన అవసరం వుందని పేర్కొన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం ఒక పార్టీకో, ప్రాంతానికో సంబంధించింది కాదని ఇది బారత దేశ భవిష్యత్తుకు సంబంధించిన నినాదం అని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని, కాబాట్టే కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి చెప్పారు. బాపు,అంబెడ్కర్ గౌరవాన్ని కాపడుకుండేకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ ఒక్కో సైనికులుగా ముందుకు రావాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నరాష్ట్రాల తోనే భారతదేశ అభివృద్ధి

- బడుగు బలహీనవర్గాల పేదల పెన్నిధి,అణిగారిన వర్గాల ఆశాజ్యోతి...
తెలంగాణ నిరుద్యోగుల సంఘం, మండల కన్వీనర్ గుగులోతు రాజు నాయక్
రాజ్యాంగ నిర్మాత భావితరాల ప్రదాత నాడు నేడు యువతకు స్ఫూర్తిదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..
జన్నురవి మాదిగ,దళిత ఉద్యమ నాయకులు

**చెన్నారావుపేట ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
చెన్నారావుపేట మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు దళిత ఉద్యమ (ఎమ్మార్పీఎస్) నాయకులు, తెలంగాణ అంబేద్కర్ సంఘం నియోజకవర్గ ఇన్చార్జి జన్ను రవి మాదిగ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం, ప్రజా సంఘాలు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అంబేద్కర్ జయంతి ఉత్సవానికి జన్ను శ్రీను అధ్యక్షతన నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పంజాల్ వెంకట్ గౌడ్ నర్సంపేట మండల కమిటీ కొర్ర గవర్సింగ్ నాయక్ చెన్నారావుపేట మండల బాధ్యులు రాజు నాయక్ ,జిల్లా నాయకులు సంఘం మహేందర్, తెలంగాణ నిరుద్యోగుల సంఘం చెన్నారావుపేట మండల కన్వీనర్. గూగులోతు రాజు నాయక్ మొదలగు వారు పాల్గొని పూలమాలలతో బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళి అర్పించడం జరిగింది .ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర నాయకులు పంజాల వెంకట్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీల ఆశాజ్యోతి అపర మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భావి తరాల ప్రదాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు 1947 కు ముందు గౌతమ బుద్ధుని ఆశయాలను స్వీకరించి బుద్ధం శరణం గచ్ఛామి అంటూ ప్రపంచ దేశాలకు ఎలుగెత్తి చాటినటువంటి మేధావి ఆయన బాబాసా హెబ్ మహనీయుని జన్మదినాన్ని జరుపుకోవడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ప్రపంచ దేశాలలో భారత రాజ్యాంగం అనేది ఒక గ్రంథం భారతదేశంలో దేశానికి స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాల అయినా కూడా భారత రాజ్యాంగంలోని విలువైన అంశాలను నాటి ప్రభుత్వ నేటి ప్రభుత్వము అమలు చేయడం లేదని రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలతో పార్లమెంటరీ వ్యవస్థ నడవాలని భారతదేశం 76 సంవత్సరాల స్వతంత్రం అయినా కూడా నిరుపేదలు పేదలుగానే మిగిలారని రాజ్యాంగ నిర్మాత అమలు చేసినటువంటి విధానాలను పాటిస్తే పేదరికం రూపుమాపవుతుందని దేశంలోని రాష్ట్రాలు కొత్త రాష్ట్రాలుగా ఏర్పడడం వల్లనే అభివృద్ధి జరుగుతుం దని తెలియజేశారు. సుమారు 90 సంవత్సరాల క్రితమే అంబేద్కర్ చెప్పారని చరిత్రలు చెబుతున్నా యని అతని ఆలోచన విధానంతోనే 2001లో తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టి తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలు మేధావులు విద్యావేత్తలు కర్షకులు కార్మికులు అన్ని వర్గాలకు చెందినటువంటి ప్రజలు సమిష్టి కృషితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వచ్చిన రాష్ట్రం లోని ప్రతిఫలాలు తెలంగాణ ప్రజలకు అందాలంటే రాజ్యాంగంలోని పొందుపరిచిన అంశాలను తూచా తప్పకుండా అమలు చేయాలని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే భాగంగానే 2001లో



నర్సంపేట డివిజన్లో తెలంగాణ ఉద్యమానికి మేము శ్రీకారం చుట్టామని రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ప్రజలు భాగస్వామితోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిం దని సిద్ధించిన తెలంగాణ రాష్ట్ర ప్రతిఫలాలను ప్రజలకు అందే విధంగా 25 సంవత్సరాల నుండి 26 సంవత్సరాలుగా ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళు తున్నామని దేనికి ప్రజలందరూ సహకరించాలని కోరుతున్నాం అని తెలియజేశారు అనంతరం జన్ను రవి మాదిగ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ దళితుల పక్షమే కాకుండా అణగారిన వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలందరి వారని గుర్తు చేశారు. స్థానిక. కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య, తెలంగాణ ఉద్యమ నాయకులు గట్ల కృష్ణయ్య, సిఐటియు మండల నాయకులు జన్ను రమేష్, నాయి బ్రాహ్మణుల సంఘం నాయకులు, పోలేపల్లి బిక్షపతి మున్నూరు కాపు సంఘం నాయకులు మెంతుల రమేష్ , శంకేసి రంజిత్, శ్రమశక్తి పొదుపు సంఘం అధ్యక్షులు సూత్రపు సుధాకర్, ప్రజా సంఘాలు దళిత సంఘాల , మామిడాల మొగిలి, నరసయ్య, స్వామి, రాజు, సీత కుమార్ స్వామి, మర్రి రమేష్, ఆటో యూనియన్ నాయకులు, కుమారస్వామి, ఆయిల్ రెడ్డి, కుమారస్వామి, సంపత్, తాళ్లపల్లి రమేష్, చేరాలు,,పాల్గొన్నారు.

## వర్ధన్నపేట లో అగ్నిమాపక శాఖ వారోత్సవాలు



**వర్ధన్నపేట ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ ఆదేశానుసారం అన్ని జిల్లాల నియోజకవర్గాల మండలాల పరిధిలోని అగ్నిమాపక కేంద్రాలలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపిన వర్ధన్నపేట అగ్నిమాపక శాఖ అధికారి సి హెచ్ జయపాల్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై విక్టోరియా డాక్ యార్డ్ లో ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకర్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించబడుచున్నవి. కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి జోహార్లు అర్పించడం వారి ఆత్మ శాంతి చేకూరేలా ప్రార్థించడం అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులు చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అగ్ని మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది అనే మాట నిజమే కానీ దానిని ఉపయోగించడంలో మనం ఏమాత్రం పొరపాటు చేసిన అది మనకు ఎంతో ప్రమాదం కలిగిస్తుంది అనేది అక్షర సత్యం. ఒక చిన్న నిప్పు రవ్వను నిర్లక్ష్యం చేసిన అది మనకు అతి ఘోరమైన ప్రమాదం కలిగించ వచ్చు ప్రాణనష్టం ఆస్తి నష్టం కలిగించవచ్చు. దేశ సంపద ధ్వంసం కావచ్చు కాబట్టి అగ్ని విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని అన్నారు. నా స్టేషన్ పరిధిలోని మండలాలలో గ్రామాలలో అగ్ని నివారణపై అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచి, వారికి గృహాలలో ఏ ఏ సామాగ్రి ఏ టైం లో ఉపయోగించాలో క్లుప్తంగా వివరించి వారిని చైతన్యవంతు లని చేయగలిగామన్నారు. దీని ఫలితమే 2019 నుండి వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో అగ్నిమాపక శాఖ ఏర్పడక ముందు ఏర్పడిన తరువాత నమోదైన కేసులు అందుకు నిదర్శనం అని అన్నారు. జు అగ్నిమాపక శాఖ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరులకి రెండు నిమిషాలు పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపాకతో కేంద్ర అధికారితో పాటు ప్రథమ అగ్నిమాపకుడు బి. రవీందర్, పి. దిలీప్ కుమార్, డ్రైవర్ ఆపరేటర్ యస్ కే యూసుఫ్,మహమ్మద్ రఫీ, అగ్నిమాపాకులు, కే దేవేందర్ రెడ్డి, డి అజ్మీర్ పాషా, కే గోపాల్, ఎం రామేష్, టీ. శ్రీకాంత్, పి నవీన్, హెచ్ జి, రఘు,గిరిబాబు,సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన..



**బయ్యారం, ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
అంబేద్కర్ ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన సాగుతోందని బిజెపి బయ్యారం మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బయ్యారం బస్టాండ్ సెంటర్,ఎస్సి కాలనిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతు దేశంలో ఆర్థిక అసమానతలు పోయి సమానత్వం సిద్ధించాలని, ఇందులో భాగంగానే స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్ళు పూర్తయ్యే నాటికి..అంటే 2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని,దేశంలో అంబేద్కర్ లక్ష్యాలు, ఆకాంక్ష నెరవేరాలని,అంబేద్కర్ స్ఫూర్తిని అందరూ గుండెల్లో నింపుకోవాలని తుమ్మల శ్రీను అన్నారు. ఇక అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# భూ భారతి పోర్టల్ ప్రారంభం.. రైతుల కళ్ళల్లో ఆనందం

**డోర్నకల్ ఏప్రిల్ , 14 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి పోర్టల్ అట్టహాసంగా ప్రారంభమయ్యింది. హైదరాబాద్‌లో శిల్పకళా వేదికగా సీఎం రేవంత్ దీన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా ప్రయోగాత్మకంగా సోమవారం ప్రారంభించిన భూభారతి కార్యక్రమాన్ని మండలంలోని చిలుకోడు రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా లాంఛనంగా ప్రారంభించేది, రైతులు అధికారులు, కాంగ్రెస్ నాయకులు వీక్షించారు. జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్తాయిలో అమలు చేయనున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. పోర్టల్‌కు సంబంధించి ప్రజల నుంచి అవసరమైన సలహాలు, సూచనలు స్వీకరించి.. తగిన మార్పులు చేయాలని ఇప్పటికే సీఎం రేవంత్ అధికారులకు ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే స్పందన ఆధారంగా ఎప్పటికప్పుడు భూభారతి పోర్టల్‌ను అప్‌డేట్ చేయనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు డా'బత్తుల శ్రీనివాస్ యాదవ్ శ్రీనివాస్ మాట్లాడారు. " గత ప్రభుత్వం దొరలు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారు. రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసింది. ధరణి అరాచకాల ఫలితం అసెంబ్లీ ఎన్నికల్లో చూసామన్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్‌ను తీసుకొచ్చిందని రైతులకు తెలియజేశారు. ధరణిని ప్రజలు ఆమోదించలేదు కాబట్టే దాన్ని పక్కన పడేశారన్నారు. కలెక్టర్ దగ్గర ఉండే అధికారాలను వికేంద్రీకరణ చేశాం. పలు రాష్ట్రాల్లో భూ చట్టాలను అధ్యయనం చేసి ఉత్తమ చట్టాన్ని రూపొందించారు. హరీశ్ రావు వంటి నేతల సూచనలు కూడా స్వీకరించి. ముసాయిదాను మేధావులు, రైతుల ముందు కూడా పెట్టరాని బత్తుల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి ఆఫీసర్ మురళి మోహన్, హీరోలు మండల వ్యవసాయ అధికారి ఛాయారాజ్, ఏఈఓలు అవినాష్, కర్ణ, పవన్, చరణ్, అనూష, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసం శేఖర్, ఆంగోత్ వెంకన్న, బానోత్ శంకర్ నాయక్, బండి ఉదయ్, మండల ఉపాధ్యక్షుడు పగడాల మధు, అనంతులఉపేందర్ గౌడ్, బంటి, మిరియాల వీరన్న, బానోత్ కిషన్, అవనగంటి నగేష్, సతీష్, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**డోర్నకల్ ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
మండలంలోని జోగ్య తండా గ్రామంలో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం తండావాసులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పూలదండలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ సభలో తండా నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు. మానవ సంబం ధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని, నిరంతరం జ్ఞానం కోసం శ్రమిస్తూ తాము తక్కువ కాదనే దృక్పదంలో ఉండాలన్నారు. ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసం శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి వెంకన్న, మండల కాంగ్రెస్ నాయకులు ఆంగోత్ వెంకన్న, చందావత్ శివరాం,మాజీ సర్పంచ్ సరోజ, ఉప సర్పంచ్ శ్రీను, గండు బాబు, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అమర్ సింగ్, కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ నాయకులు నందా,ఫుల్ అంబేద్కర్ కమిటీ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ ఆంగోత్ ధన్సింగ్, మాజీ గుగులోత్ రాంబాబు, గుగులోత్ శ్రీను, అంగోత్ కిషన్, గుగులోత్ రమేష్ తండావాసులు పాల్గొన్నారు..

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్ జన్మదిన వేడుకలు



**కొత్తగూడ ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా మండల నాయకులు జన్మదిన వేడుకలునిర్వాహంచారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు నోముల ప్రశాంత్ తనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు మండల సినియర్ నాయకులకు గ్రామ కమిటీ నాయకులకు పత్రిక ప్రింట్ మీడియా మిత్రులు అందరికీ ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**కోడకండ్ల రూరల్, ఏప్రిల్ , 14 (ప్రజాజ్యోతి):**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మొండ్రాయి గ్రామంలోని అరుణోదయ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బాలెంలా ఉమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమేష్ మాట్లాడుతూ..రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరివాడని అన్నారు. గాంధీ జయంతి రోజు వైన్స్ ఎలా బంద్ చేస్తారో అలాగే అంబేత్కర్ జయంతి రోజు కూడా వైన్స్ లు బంద్ చేయాలని అన్నారు.

## బాబాసాహెబ్ చేసిన పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం

**- మండల యూత్ అధ్యక్షులు వీర సుధాకర్**



**హసన్ పర్తి, ఏప్రిల్ , 14(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు వీర సుధాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ సంఘాల నాయకులు. రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా యూత్ అధ్యక్షులు వీర సుధాకర్ ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరా టం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం, ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని చెప్పారు. డాక్టర్ అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్య మైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాబాసాహెబ్ గారి స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని వీర సుధాకర్ పిలుపునిచ్చారు.

## బస్వరాజపల్లి మున్నూరుకాపు సంఘం అధ్యక్షునిగా అల్లం బాబు ఎన్నిక



**గణపురం ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** గణపురం మండలంలోని బస్వరాజుపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా అల్లం బాబును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పెండల సంపత్ పటేల్ గండు రమేష్ పటేల్ మండలధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ ఆధ్వర్యంలో అల్లం బాబు పటేల్ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షులుగా గాజే శ్రీనివాస్ పటేల్ జంగిలి రవీందర్ పటేల్. ప్రధాన కార్యదర్శి మిట్ట కుమార్ పటేల్, కోశాధికారిగా చింతకుంట్ల రాజు పటేల్, సంయుక్త కార్యదర్శి చింతకుంట్ల చిన్న తిరుపతి పటేల్, గౌరవ అధ్యక్షులు సైన్ల పెద్ద తిరుపతి పటేల్ సింగం రాజేందర్ పటేల్ చింతకుంట్ల శ్రీనివాస్ పటేల్, జంగిలి సుధాకర్ పటేల్ గౌరవ సలహా దారులు సైండ్ల శ్రీనివాస్ పటేల్ పిట్టల సంతోష్ పటేల్ ను ఎన్నుకున్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**వాజేడు, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:** డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి మధుకర్ మాట్లాడుతూ అంబేద్కర్ బావి భారత ఫల ప్రదాత అని, అమూల్యమైన రాజ్యాంగ నిర్మాణంతో తరతరాలుగా లబ్ధి పొందుతు న్నమని అన్నారు. వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, స్టాఫ్ నర్స్ మంగ, మానస, అనుష, వైద్యశాలకు వచ్చిన పేషెంట్లు, పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

**-ముఖ్య అతిథులుగా హాజరైన హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్**

**-నాగూర్ల వెంకన్న బాల మల్లు...**



**ఎల్కతుర్తి ఏప్రిల్ , 14 (ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద మరియు చింతలపల్లి వద్ద బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభ స్థలంలో భారత రాజ్యాంగ నిర్మాత బహు ప్రజ్ఞాశాలి విద్యావేత్త డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలదండ వేసి నివాళు లు అర్పించిన హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడు తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించడం ద్వారా సమాజాభివృద్ధి చట్టాల ద్వారా కుల వివక్ష లేకుండా రాజ్యాంగంలో దేశ అభివృద్ధి కోసం అనేక చట్టాలను పొందుపరిచారని అన్నారు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ అనంతరం ఆయన ఆశయ సాధన కోసం పనిచేశామన్నారు గతంలో కంటే దినదినాభివృద్ధి చెందింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, రైల్వే బోర్డు సభ్యులు యేల్పూరి స్వామి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్, మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత, మైనారిటీ సెల్ అధ్యక్షులు మధార్, మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, మండల సీనియర్ నాయకులు దుగ్యాని సమ్మయ్య, వేముల సమ్మయ్య, చదిరం నాగేశ్వర్, కుర్ర సాంబమూర్తి గౌడ్, అల్లకొండ రాజు, అంబాల రాజ్ కుమార్, కోరే రాజ్ కుమార్, డెంగు రమేష్, రాజేశ్వరరావు, శివాజీ, సతీష్, మాజీ ఉపసర్పంచ్ ప్రహ్లాద రావు, రాజేశ్వర్ రావు, ఉట్కూరి కార్తీక్, యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, బొంకూరి కార్తీక్, తక్కలపల్లి వినయ్ రావు, భగవాన్ గౌడ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు

## 'డిస్నీల్యాండ్' పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**దామెర, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ పాఠశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, అంబేద్కర్ గొప్ప తనాన్ని విద్యార్థులకు తెలియపరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కరెస్పాండంట్ శ్రీమతి బాలుగు శోభా రాణి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బహు ప్రజ్ఞాశీలి అని కొనియాడారు రాజ్యాంగాన్ని నిర్మించడం ద్వారా సమాజాభివృద్ధి కులయొక్క లేకుండా రాజ్యాంగంలో దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. నాన్నగారిని వర్గాల సంక్షేమం మహిళా సాధికారత సాధించడానికి అంబేద్కర్ తయారు చేసిన రాజ్యాంగం ఎంతగానో దోహదపడిందన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలియపరిచిన మహనీయుడన్నారు. అంబేద్కర్ పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మి నివాసం, పాఠశాల డైరెక్టర్లు దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం గూడెప్పాడు జంక్షన్ వద్ద తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగ రవీందర్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సాధన శ్రీకాంత్ పిలుపుమేరకు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ ఆశ యాలను కొనసాగించాలని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వైజర్ పోరెడ్డి మల్లారెడ్డి, రాష్ట్ర ఆర్గనైజర్ వడ్డేపల్లి రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు మడిపల్లి కుమారస్వామి, మండల అధ్యక్షులు నరేష్, జనరల్ సెక్రెటరీ రామచందర్, సెక్రటరీ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి రాజు, గ్రామపంచాయతీ ఉద్యోగులు సారంగం, రాజు, నరసింహస్వామి, బాబు, పైడిద్ద, అశోక్, రాజు, ప్రమీల పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**-బహుజన మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ పాక రమేష్ ఆధ్వర్యంలో..**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద బహుజన మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ పాక రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయం తిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి పూలమాలలు వేయడం జరిగింది. బహు జన మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ పాక రమేష్, ప్రధాన కార్యదర్శి, అంబాల నాగేష్, డైరెక్టర్లు ఆరెపల్లి చంద్రమౌళి, పెండ్యాల సుదర్శన్, మరియు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు అంబాల ఆనంద్, మరియు ఎల్కతుర్తి మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజ్, గ్రామ అధ్యక్షులు అంబాల సుమన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్, అంబాల కార్తీక్, మాటూరి ప్రమోద్, అంబాల చక్రి, పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



**వరంగల్ తూర్పు ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ లో 134 వ అంబేద్కర్ జయంతి సందర్భంగా. దేవాదాయ, అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించారు. అంబేద్కర్ యువజన సంఘా%శీ% ఆధ్వర్యంలో నిర్మాణం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ ఈ నిర్మాణానికి ఫౌండేషన్ దాతగా ఉన్న మేరుగు అశోక్ మరియు విగ్రహ దాత రేణిగుంట్ల రవీందర్ గార్లను మరియు నిర్వహణ కమిటీని అభినందించారు ఈ విగ్రహ ఏర్పాట్లను మరింత ముందుకు తీసుకుపోయే విధంగా చుట్టూ ప్లాంటేషన్,విగ్రహం పైన స్లాబ్ అంబేద్కర్ సెంట్రల్ లైటింగ్ అంబేద్కర్ భవన అభివృద్ధికి హామీలు ఇచ్చారు. మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మరియు నిర్మాణ కమిటీ అధ్యక్షుడు రేణిగుంట్ల శివ యువజన సంఘం అధ్యక్షులు పోలేపాక నరేందర్ డివిజన్ 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, 34 డివిజన్ కార్పొరేటర్ దిడ్డీ కుమారస్వామి దళిత సంఘం నాయకులు సంగీ ఎలేందర్, 35 వ డివిజన్ పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి, స్థానిక నాయకులు బ్రహ్మాచారి, శ్రీరామ రాజేష్, బాల్య కుమార్, శామంతుల శ్రీనివాస్, లావణ్య,రాజా పాల్గొన్నారు.

## యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**- నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**



**ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
యువత బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ తెలిపారు. దేశంలో కుల, మత, లింగ బేధాలు లేకుండా అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో పుట్టడం అదృష్టమని ఆయన తెలిపారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ హాజరై మాట్లాడారు. మొదటగా అంబేద్కర్ జయంతి సందర్భంగా బీసీ, ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, ప్యాడ్స్ అందించి మొక్కలు నాటారు. అనంతరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని చదువుతోపాటు సమాజ శ్రేయస్సు కోసం పాటు పడాలని అన్నారు. యువత పెడదారిన పట్టకుండా సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడాలని అన్నారు. యువత అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకున్నప్పుడే సమాజంతో పాటు వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. భారత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ విద్యార్థి దశ నుంచే సమాజ శ్రేయస్సుకోసం నిరంతరం పాటుపడ్డ మహానీయుడని ఆయనను అందరు ఆదర్శంగా తీసుకొని ఆశయాలను కొనసాగించాలన్నారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు దామెర రాజు, కొమ్ము శ్రవణ్, మండల కార్యదర్శులు పిట్టల రాజ్ కుమార్, బండారి శివకుమార్, ఉపాధ్యక్షుడు మంగరాజు, కార్యదర్శి సిలువేరు రాజు, మండల యూత్ నాయకులు మార్త కేదారి, రాచర్ల సురేష్, శ్రీశైలం, సయ్యద్ కరీం, తనుగుల సాయి కుమార్ పాల్గొన్నారు.

# పెంబర్తి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**హసన్ పర్తి,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పెంబర్తి మాదిగ కుల సేవా సంఘం ఆధ్వర్యంలో జరపడం జరిగింది. ముఖ్య అతిథులుగా హనుమకొండ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి. జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గొర్రె మహేందర్, పీఏసీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మదన్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు. మాజీ సర్పంచ్ జోరుక పూల,మాజీ ఎంపిటిసి/ సర్పంచ్ కుమార్ స్వామి, మాదిగ కుల సేవా సంఘం అధ్యక్షుడు కొయ్యాడ రఘు, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్, కుల సంఘ అధ్యక్షులు సౌరం సాంబయ్య, మాజీ గ్రామ అధ్యక్షులు కొయ్యాడ దేవరాజ్ . మాజీ మండల యూత్ అధ్యక్షుడు సౌరం చరణ్ తేజ ఇందిరమ్మ కమిటీ కొయ్యడ సునీల్ సౌరం సుధాకర్. యువజనలు గ్రామస్తులు అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని కాంతి కిరణాలు చారిటబుల్ ట్రస్ట్ తరఫున పండ్లు పంపిణీ చేసిన సభ్యులు. కార్యక్రమం లో గ్రామస్తులందరూ పాల్గొనడం జరిగింది.



## బివిపి నీ బలోపేతం చేయాలి




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
సమాజ సేవలో భారత్ వికాస్ పరిషత్ (బివిపి) నిర్వహిస్తున్న కార్యక్రమాలను బలోపేతం చేసేందుకు సహకరించాలని బి వి పి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని డిఫడైల్ హై స్కూల్లో బి వి పి సంవత్సరాంతపు కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, గత ఏడాది బి వి పి నిర్వహించిన కార్యక్రమాలు గణనీయంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కే. సత్యనారాయణ మాట్లాడుతూ 2024-25 సం.లో సుమారు వందమంది పేద రైతులకు 10 పవర్ స్ప్రేయర్ లను గీసుగొండ, దామెర, కమలపూర్ మండలంలోని రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. హనుమకొండ ఒకేషనల్ కళాశాలలో ఇంటర్ చదివి ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సీట్ సాధించిన వెంకటేష్ అనే విద్యార్థికి లాప్టాప్ అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న 200 విద్యార్థినిలకు హిమోగ్లోబిన్ పరీక్షలు జరిపి, ఐరన్ కాల్షియం విటమిన్ మాత్రాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. అంతేగాక వికలాంగులకు కృత్రిమ అవయవాలను అందించడం విద్యార్థులకు దేశభక్తి క్విజ్ పోటీలను నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి వి పి సలహాదారులు డాక్టర్ సమ్మిరెడ్డి బి.యన్.రెడ్డి,మాట్లాడుతూ, బి వి పి కార్యక్రమాలను మరింత విస్తృతపరచాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలోసహృదయ, గిరిజ మనోహర,బి వి పి కోశాధికారి వెంకట్ రెడ్డి,చంచల్ అగర్వాల్,రామారావు, వివేకానంద్, సౌమిత్రి లక్ష్మణచార్యులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

**-రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్కు**

**రాజకీయాలకు అతీతంగా ఘన నివాళి**

**భీమదేవరపల్లి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పలువురు నాయకులు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని ముల్కనూర్, కొత్తకొండ, భీమదేవరపల్లి, మల్లారం ,ముస్తాపూ,ర్ తదితర గ్రామాలలో అంబేద్కర్ జయంతి ఘనంగా పార్టీలకతీతంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలోనిఅంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయాలని కొన్ని శక్తులు ప్రయత్నాలు చేస్తున్నాయని ,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. సమ సమాజ స్థాపన కోసం ,బడుగు, బలహీన , అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతగానో ప్రయత్నించారని ఈ సందర్భంగా కొనియాడారు. అంబేద్కర్ అందించిన ఓటు అనే ఆయుధంతో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని అన్నారు. ప్రజల్లో రాజ్యాంగ విలువలను పెంపొందిం చడం కోసం అందర్నీ విద్యావంతులు చేయాలని అంబేద్కర్ ఎన్నో కలలు కన్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ విద్యను అందించడం కోసం కామన్ స్కూల్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. రాజ్యాంగం ప్రజాస్వామ్య పరిరక్షణ అంబేద్కర్ కు నిజమైన నివాళి అని అన్నారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ ,హన్మకొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, మాజీఎంపీపీ జక్కుల అనిత రమేష్ , బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి,ప్రొఫెసర్ ఆనంద కిషోర్, కవ్వ లక్ష్మారెడ్డి,ద్యాగల సారయ్య, ఎంఈఓ సునీత రాణి, ప్రొఫెసర్ వీరన్న నాయక్, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జన రమేష్, డాక్టర్ ఎదులపురం తిరుపతి,చెప్యాల ప్రకాష, రేణికుంట్ల బిక్షపతి, కండే సుధాకర్,చిదురల స్వరూప, మాడుగుల అశోక్, బుసుమల రాజు, అంబాల చక్రపాణి, మాజీమండల ఉపాధ్యక్షులు మాడుగుల ఎజ్రా, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామ, చెప్పాలా ప్రకాష్ ,మాజీ కొత్తకొండ మాజీ ఎంపీటీసీ యాట పోలు రాజమణి శ్రీనివాస్ , కోక్కర కొండ రాజు, ఊస కోయిల ప్రకాష్, గజ్జల రమేష్, గజ్జల సురేష్,సిద్ధ మల్ల వెంకటేష్, కొత్తకొండ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సిద్ధమల్ల శ్రీనివాస్, పూదరి రవీందర్, మాజీ ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, చిట్యాల జయరాజ్ , మాడుగుల అశోక్, బుర్ర రంజిత్, సదానందం, మాడుగుల సంపత్ కుమార్ , శ్రీనివాస్ , పూర్ణచందర్ , మాడుగుల అశోక్ , కండె చక్రపాణి,మహానీయుల ఉత్సవ కమిటీ సభ్యులు అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చెల్పూర్ వీరయ్యపల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గణపురం ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
మండలంలోని చెల్పూర్ వీరయ్య పల్లి గ్రామంలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హరిజన కాలనీ నుండి ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి మధుసూదన్ రావు, కావటి రవి పొన్నగంటి మలహర్రావు, కొత్త వెంకటేశ్వర్లు, చెన్నూరి మధుకర్ పొనగంటి సతీష్ పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్ అంబేద్కర్ యువజన విభాగం నాయకులు పొనగంటి కమలాకర్ ఎరుక సారంగపాణి మిట్టపల్లి గణేష్ , పెరుక రాజకుమార్, అక్కల రాము పెరుక జంపయ్య , బీరెల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య రక్షణే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ లక్ష్యం

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య,పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**



**బయ్యారం,, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
జై బాపు జై భీమ్ జై సంవిధాన్ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని మన అందరికి ఎంతో ఆదర్శమని,అంబేద్కర్ జయంతి సందర్భంగా వారు బయ్యారం విచ్చేసి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన గడప గడపకు చేర్చాలని ముఖ్య నాయకులకు,కార్య కర్తలకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముఖ్య నాయకుల సమావేశమును జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఏఐసిసి పిలుపుమేరకు భారతదేశంలో కాంగ్రెస్ సుస్థిర ప్రభుత్వము ఏర్పడేందుకు ప్రతి కార్యకర్త కంకణబద్ధు లుగా నిలబడి పని చేయాలని కోరారు. మహాత్మా గాంధీ,నెహ్రూ తదితరుల ఆశ యాలను నెరవేర్చాలని రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేం దుకు ప్రతి కార్యకర్త కాంగ్రెస్ సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేయాలని కోరారు. అనంతరం బాలాజీ పేట గ్రామంలో వేల్పుల శ్రీను అధ్యక్షతన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలననే మనమందరము సురక్షితంగా సుభిక్షంగా ఉన్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,ప్రవీణ్ నాయక్,తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,, మోహన్ జి చేరుకుపల్లి నాగమణి నరసయ్య,వెంకటపతి,మండ నాగరాజ్,నిర్మల రెడ్డి,కొండపల్లి లక్ష్మి,చంద్రరెడ్డి,పగడాల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం గ్రామంలో

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**-అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలి..!**



**సంగెం,ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలను మండలంలోని తిమ్మాపురం గ్రామంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి,ఘన నివాళులర్పించి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..సమాజంలోని అంటరానితనన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాధినేని రాంరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ దబ్బేట సారంగం,బిసి సంఘం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్,ఎంఆర్పీయస్ మండల ప్రధాన కార్యదర్శి కోడూరి రాజు,ఎస్సి సెల్ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోల్కనూరి యాకయ్య,దబ్బేట రాజు,వివేకానంద యూత్ అధ్యక్షులు వేల్పుల అఖిల్ యాదవ్,నాయకులు వీరయ్య,పండుగ రమేష్,పండుగ రాజు(పెద్ద),నీలం రాజు,మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమాభి వందనాలతో....



**-జిల్లెల్ల మురళి మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్రకార్యదర్శి**

**-దండు రాజు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు74**

**-అంబేద్కర్ కు గుర్తింపు లేకుండా చేసేదే, కాంగ్రెస్ ప్రభుత్వం,**

**శాయంపేట ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
బాబాసాహెబ్ అంబేద్కర్ కు గుర్తింపు లేకుండా చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వమని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నశీధర్ రెడ్డి అన్నారు. సోమవారం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నశీధర్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నె మొగిలి హాజరై మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులు పింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అనే గుర్తుకు చేశారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోంది అన్నారు. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము గార్లను రాష్ట్రపతి చేసింది. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసింది. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించింది అన్నారు. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసింది అన్నారు. అదేవిధంగా మండలంలోని పెద్ద కోడెపాక, మైలారం, కొప్పుల గ్రామాలలో మరియు వివిధ బూతులలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్,దళిత మోర్చా మండల అధ్యక్షుడు మంద సురేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, భూత్ అధ్యక్షులు పున్నం సాంబయ్య, కొంగరి సుధాకర్, కడారి చంద్రమౌళి, బత్తుల రాజేష్, కన్నెబోయిన రమేష్, ముల్కనూరు వెంకటేష్, మంద మధు, పైడి మల్ల సుధాకర్, వంగల భాస్కర్ రెడ్డి, మూడేళ్ల పైడి సీనియర్ నాయకులు, మేకల సుమన్, భూతం తిరుపతి బత్తుల రవి కోమటి రాజశేఖర్, మోరే తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**శాయంపేట ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి వంగాల రమాదేవి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుడుం వెంకటేష్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మామిడి భాస్కర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అరికెల్ల దేవయ్య వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూఅంబేద్కర్ రాజ్యాంగంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పరితపించిన మహానుభావుడని కొనియాడారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మేధావి అంబేద్కర్ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని సామాజిక అభివృద్ధికి పాటుపడాలని కోరారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ భవిష్యత్తుకు దిక్సూచిగా మారిందన్నారు. సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారన్నారు. అక్షరమే ఆయుధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యా కుసుమం అసమానతలు, అంటరానితనం నిర్మూలనకై అహర్నిశలు పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అంబేద్కర్ అని కొనియాడారు. తరతరాల భవిష్యత్తుకై రాజ్యాంగం ద్వారా బలమైన పునాది వేసిన అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందికి నారాయణరెడ్డి చేతుల మీదుగా దుస్తులను కానుకగా అందించి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డిశాయంపేట మాజీ సర్పంచ్ వలపదాసు చంద్రమౌళి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం,మాజీ ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, మాజీ సర్పంచ్ అరికెల్ల ప్రసాద్,మాజీ ఎంపీటీసీ గడిపే విజయ్, గౌస్, తోకల సమ్మిరెడ్డి, గాజె రాజేందర్, కొమ్ముల శివ, నాయకులు పసుల ప్రవీణ్,దైనంపల్లి సుమన్, కొమ్ముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ను అవమానించిందే కాంగ్రెస్ పార్టీ

**- శ్రీరామోజు శ్రీనివాస్**

**భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు**



**భీమదేవరపల్లి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
. భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ భారతీయ జనతా పార్టీ ఆఫీస్ ముందు అంబేద్కర్ జయంతిని నిర్వహించి మిఠాయిలు పంచారు. మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ను అవమానించింది కాంగ్రెస్ పార్టీ ఈరోజు ఆ పార్టీ నాయకులే ఎంతో గౌరవం ఉన్నట్లు నటిస్తున్నారు ఆయనను రాజకీయంగా మానసికంగా తీవ్రంగా దెబ్బతీసి రెండుసార్లు లోక్ సభ ఎన్నికలలో ఓడించిన ఘన చరిత్ర కాంగ్రెస్. రాజకీయ ఉనికి కోసం నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ పేరును వాడుకుంటు న్నారు. ఈరోజు భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆయన పుట్టి పెరిగిన ప్రాంతం లండన్ లో చదువు కున్న ప్రాంతం ఆయనతో సంబంధం ఉన్న ప్రాంతాలను గుర్తించి పంచ తీర్థాలుగా పర్యటన కేంద్రంగా గుర్తించి అభివృద్ధి చేస్తున్నారని వెల్లడించారు. ముల్కనూర్ గ్రామంలో కనీసం దండ వెయ్యనీయకుండా అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం ఎల్లకాలం మీ సొంతం కాదని గుర్తుపెట్టుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. సిద్ధిపేట్ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్. సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య. గండు సారయ్య. ముంజల నారాయణ, ఊసకోయిల కిషన్ . మాచర్ల కుమారస్వామి, పొందేటి బిక్షపతి,దొంగల వేణు, అయిత సాయి తేజ, దొంగల రనప్రతప్,కంకల సదానందం, మాడుగుల అజిత్, తాళ్లపల్లి సతీష్ పాల్గొన్నారు.

## ఐక్యవిద్యార్థి సంఘంలు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




**నర్సంపేట, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
నర్సంపేట లోని ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం విద్యార్థి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ .పిడిఎసు జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముక రవి.జిల్లా అధ్యక్షులు చింతంసిద్దు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలు బడుగు బలహీన వర్గాలకు నేటికీ అందడం లేదని దేశంలో పేదరికం పెరుగుతుందన్నారు దళిత కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ ప్రపంచ మేధావిగా చరిత్ర నవ సమాజ నిర్మాణం కొరకు కుల మతం భేదాలు లేకుండా పవిత్రమైన ఓటు హక్కు కల్పించిన గొప్ప మేధావి అని అన్నారు. దేశంలో చిన్న రాష్ట్రాలుగా ఏర్పడితే దేశ అభివృద్ధి చెందుతుందని అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రిజర్వేషన్లను కల్పించి, వారి భవిష్యత్తుకు పునాదులు వేశారన్నారు అంబేద్కర్ ఆశయాలనిర్మాణం కొరకు, సాధనం కోసం శక్తి వంచన లేకుండా కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు గణపతి వెంకటేష్ శాంతి .ప్రియాంక. సంధ్య .ఝాన్సీ. రాధిక. రమ్య సుమారు 50 మంది ఆడపిల్లలు పాల్గొన్నారు.

## ఎస్టీ వర్గీకరణ సభ బ్యానర్ ఆవిష్కరణ.

**-మండల అధ్యక్షులు అలెం కృష్ణ.**



**బయ్యారం,,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం ఈ నెల 17 న ఇల్లందులో జరిగే ఎస్టీ వర్గీకరణ భారీ బహిరంగ సభకు సంబందించిన సోమవారం బయ్యారం మండల కేంద్రంలో బ్యానర్లు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఇల్లందులో జరుగు ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదివాసీ లకు అలెం కృష్ణ విజ్ఞప్తి చేశారు.ఎస్సీ వర్గీకరణ లాగానే ఎస్టీ వర్గీకరణ చేసి,ఏబిసిడి వర్గీకరణ చేసినట్లయితే 33,32 తెగలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూర్య సీతక్క,ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతు న్నరనీ, విజయవంతం చెయ్యాలని బయ్యారం మండల తుడుందెబ్బ అధ్యక్షులు ఆలేం కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి సీమల రాజు ఆదివాసీలను కోరారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన కరపత్రాలు



**వాజేడు, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వాజేడు మండల వ్యాప్తంగా మావోయిస్టు పార్టీకి వ్యతిరేకంగా గిరిజన యువజన సంఘం పేరిట కరపత్రాలు వెలిశాయి. పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల టేకులగూడెం, కృష్ణాపురం, కడేకల్, పేరూరు గ్రామాలలో అదేవిధంగా వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొప్పుసూరు, మొరుమూరు, ప్రగల్లపల్లి గ్రామాల పరిసర ప్రాంతాలలో సోమవారం కరపత్రాలు వెలువడటంతో మండలంలో బయానక వాతావరణం ఏర్పడింది. కర్రెగుటల్లో మందుపాతరలు ఉన్నాయంటూ మావోయిస్టులు ప్రకటించిన నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి వ్యతిరేకంగా వెలిసిన కరపత్రాలలో అడవుల్లో బాంబులు గిరిజన గుండెల్లో గుబులు, ఎంతకాలం ఈ అరాచకాలు, గిరిజనుల జీవనాధారమైన అడవికి వెళ్లకుండా మావోయిస్టులు బాంబులు అమర్చడం సరైన పద్ధతి కాదని, మావోయిస్టులపై తిరగబడే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరిస్తూ మావోయిస్టుల అరాచకాలు ఆపాలని కరపత్రాల్లో పేర్కొన్నారు. వాజేడు మండల వ్యాప్తంగా కరపత్రాలు వెలువడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందో అని అర్థం కాని పరిస్థితిలో ఏజెన్సీ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# మనస్థాపంతో వృద్ధుడు ఆత్మహత్య



**ఆస్తి తగాదాలే కారణం అంటూ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు**

**వర్ధన్నపేట ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
కన్న కొడుకు కోడలు కాలయముడై కన్నతండ్రిని చిత్రహింసలకు గురిచేసి సూటి పోటి మాటలతో తండ్రి హృదయాన్ని గాయపరిచిన ఉదాంతం. కొడుకు కోడలు మాటలు తట్టుకోలేక మనోవేదనకు గురై, చావే శరణ్యం అనుకోని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఓ తండ్రి అరణ్య రోదన. చి, చి, 20 సంవత్సరాలు కంటికి రెప్పలా కాపాడి విద్యాబుద్ధులు నేర్పించి సమాజానికి తన బిడ్డలు ఆదర్శంగా నిలవాలని నలుగురిలో తలెత్తుకొని జీవించాలని. తన పస్తులుండి అర్ధ ఆకలితో కడుపు కట్టుకొని కూలి నాలి చేసి కొద్దో గొప్పో ఆస్తులు సంపాదిస్తే . ఆస్తి తగాదాల కారణం తో తన ప్రాణాలను సైతం తన బిడ్డల కోసం తృణప్రాయంగా వదిలేసిన తండ్రి. ఆస్తి తగదాలే కారణంగా భావించి మనోవేదనకు గురై వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కడారి గూడెం గ్రామంలో జరిగింది. వర్ధన్నపేట మండలం కడారి గూడెం గ్రామానికి చెందిన 93, సంవత్సరాల వృద్ధుడు ఆస్తి తగాదాలతోనే మృతి చెందినట్లు బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. వర్ధన్నపేట మండలం కడారిగూడెం గ్రామానికి చెందిన నాంపెల్లి మల్లేశం (93) అనే వృద్ధుడిని అస్తికోసం చిన్న కొడుకు కోడలు అనేక ఇబ్బందులకు గురిచేస్తూ చనిపో నువ్వు ఎందుకు బ్రతుకుతున్నవని అని మనోవేదనకు గురిచెయ్యడంతో మనస్తాపం చెందిన నాంపెల్లి మల్లేశం ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం ఎంజీఎం కు తరలించగా ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మృతి మృతి చెందడం తో.తండ్రి మరణం పై అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులువర్ధన్నపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వర్ధన్నపేట పోలీసులు తెలిపారు....

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రచారాన్ని గ్రామ గ్రామాన ప్రారంభించాలి



**బయ్యారం ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో గంధంపల్లి లో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకల్లో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొని పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల హక్కుల సాధనకై ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. బయ్యారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య అధ్యక్షతన జరిగిన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి , బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఏఐసీసీ జాతీయ కాంగ్రెస్ పిలుపులో భాగంగా జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శనలు, పాదయాత్ర ప్రారంభిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించాలని, రాజ్యాంగాన్ని దెబ్బ తీసే విధంగా చేస్తున్న కుట్రలను, అలాగే స్వాత ంత్ర్య సమరయోధులను అవవ ౡనించిందని విమర్శించారు. అనంతరం బాలాజీ పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వైయస్సార్ విగ్రహాన్ని శాసనసభ్యులు కోరం కనకయ్య ఆవిష్కరించారు. అనంతరం బాలాజీ పేట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహా నిర్మాణ కమిటీ అధ్యక్షులు బైగళ్ల వెంకన్న ని ఘనంగా సన్మానించారు.బయ్యారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు తమ్మిశెట్టి రాందాస్ పెద్ద కూతురి నిశ్చితార్థం పాల్గొని వధువువరులను ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, ముల్కూరి వీరారెడ్డి, రాము నాయక్, కొండపల్లి లక్ష్మి, బానోత్ మోహన్ జీ, తమ్మిశెట్టి వెంకటపతి, తగిరె నిర్మల రెడ్డి,మండ నాగరాజు, బరిగెల ఉపేందర్, చెరుకుపల్లి నర్సయ్య, చల్లా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్,



**శాయంపేట ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
పేకాట స్థావరాలపై దాడులు చేసి పదిమందిని అరెస్టు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వసంతపూర్ గ్రామంలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరాలపై దాడి చేయగా పేకాట ఆడుతున్న పదిమందిని అరెస్ట్ చేసి వారి నుండి 22 వేల రూపాయలను ఏడు బైకులను 10 మొబైల్ ఫోన్లను స్వాధీన పరుచుకొని వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.ఏఎస్ఐ కుమారస్వామి, కానిస్టేబుల్స్ సతీష్, ఖలీల్, రాజు, చందు, కొండల్ పాల్గొన్నారు.



## నాటుసారా(గుడుంబా) తయారుచేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవు

**-ములుగు జిల్లా ఎస్పీ శబరీష్**

**ములుగు జిల్లా బ్యూరో (ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
ప్రజల ప్రాణాలకు హాని కలిగించే నాటుసారా (గుడుంబా)తయారుచేసిన, ప్రజలకు విక్రయించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శబరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో 2024 జనవరి నుండి డిసెంబర్ వరకు నాటుసారా (గుడుంబా)తయారు చేసిన, సరఫరా చేసిన,విక్రయించే వారిపై184 కేసులు నమోదు చేశామని,3023 లీటర్ల నాటుసారా (గుడుంబా) స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు .అట్టి కేసులలో 216 మందిని అరెస్టు చేశామని తెలిపారు.అలాగే 2025 జనవరి నుండి ఏప్రిల్ 10 వరకు వరకు నాటుసారా (గుడుంబా)తయారుచేసిన, సరఫరా చేసిన,విక్రయించే వారిపై 62 కేసులు నమోదు చేశామని,1426లీటర్ల నాటు సారా(గుడుంబా) స్వాధీనం చేసుకున్నామని,అట్టి కేసులలో 62 మందిని అరెస్టు చేశామని అన్నారు. ఇప్పటికైనా నాటుసారా తయారీగాని,విక్రయించ డంగాని మానుకోవాలని హితవు పలికారు.ఎవరైనా అక్రమంగా,నాటు సారా (గుడుంబా)తయారు చేసిన, సరఫరా చేసిన,విక్రయించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.( పజలు నాటుసారా(గుడుంబా)పట్ల అప్రమత్తత కలిగిఉండాలని నాటుసారా(గుడుంబా)తాగి ప్రజలు



తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు.ఎవరైనా ఇటువంటి నేరాలకు పాల్పడితే వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని సూచించారు.

## దళితుల మేలు కోసం, దళిత బంధు పథకాన్ని కొనసాగించాలి

**-బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ**



**శాయంపేట ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
దళితుల మేలు కోసం బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు. సోమవారం అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజలందరికీ సమానమైన అవకాశాలను హక్కులను కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను సాధించాలని అన్నారు. ప్రతి వ్యక్తికి ఓటు హక్కును స్వేచ్ఛను కల్పించిన గొప్ప మేధావి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని వెంటనే కొనసాగించి అమలు పరుస్తూ దళితులకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బలిజ నరసింహా రాములు, కూతాటి రమేష్, బిఆర్ఎస్వి జిల్లా నాయకులు బెరుగు తరుణ్, గోపి నమిత బాజీ అశోక్ తదితరులు ఉన్నారు.

## ఈ తరం బుద్ధుడు బీఆర్ అంబేడ్కర్'

**-అణగారిన వర్గాల ప్రతినిధిగా సమాజ సేవ**



**డోర్నకల్ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
డోర్నకల్ మండలంలోని వెన్నారం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. డీజే సాంగులు నడుమ పురవీధుల్లో కళాకారుతో ముత్యాల సందడితో వెన్నారం గ్రామం పండగ వాతావరణం మారింది. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సంఘ నాయకులతో కలిసి పూలమాలవేసి కేక కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మందుల హుస్సేన్ మందుల ఉపేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలు బడుగు బలహీన వర్గాలకు నేటికీ అందడం లేదని దేశంలో పేదరికం పెరుగుతుందన్నారు. దళిత కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ ప్రపంచ మేధావిగా చరిత్ర నవ సమాజ నిర్మాణం కొరకు కుల మతం భేదాలు లేకుండా పవిత్రమైన ఓటు హక్కు కల్పించిన గొప్ప మేధావి అని వారు కొనియాడారు. దేశంలో చిన్న రాష్ట్రాలుగా ఏర్పడితే దేశ అభివృద్ధి చెందుతుందని అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రిజర్వేషన్లను కల్పించి, వారి భవిష్యత్తుకు పునాదులు వేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలనిర్మాణం కొరకు, సాధనం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించి కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలకు శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ,శేఖర్,శెట్టి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి రాము, సిపిఎం నాయకులు డాక్టర్ ప్రసాద్, అంబేద్కర్ సంఘ నాయకులు బొలిగొండ అంజయ్య,కొత్తపల్లి నాగరాజు,పల్లె అంజయ్య, పల్లె ముత్తయ్య,కొత్తపల్లి కొరివీరు, బొబ్బిలి సైదులు, పల్లె కనకయ్య పల్లె ఉప్పలయ్య, అంబేద్కర్ సంఘ నాయకులు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషిచేసిన మహానీయుడు అంబేద్కర్

**దామెర, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషిచేసిన మహానీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ తెలిపారు. సోమవారం హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దండు రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్థానిక పులుకుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి హర్షం శ్రీను పాల్గొని.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషిచేసిన మహానీయుడని ఆయన కొనియా డారు .అంటరానితనం, కుల వివక్షతను రూపుమాపడం కోసం తన రక్తాన్ని చెమటగా కార్చి ఈ దేశానికి అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని అందించిన గొప్ప ప్రపంచ మేధావి ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా సమాజంలోని యువత అంబేద్కర్ గారి స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, ఆశ వర్కర్స్, పిఏసిఎస్ డైరెక్టర్ సంతోష స్వామి, కారోబార్ గోవింద్ ఆనంద్, గ్రామ పంచాయతీ కో ఆప్షన్ మెంబర్స్, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు అంబేద్కర్ వాదులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుంది

**- ఎమ్మెల్యే జీఎస్సార్,**



**శాయంపేట ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తుందని భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి అంబేద్కర్ కూడలి నుండి సమావేశం మందిరం వద్దకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఇందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేర్చినట్లు తెలిపారు. అదేవిధంగా, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. రైతులకు, రైతు కూలీలకు ఎకరాకు 12 వేల ఆర్థిక భరోసా ఇస్తున్నామన్నారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, భూ భారతికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కొంతమంది దళిత నాయకులు అంబేద్కర్ భవన నిర్మాణ కోసం ప్రభుత్వ స్థలం ఉందని అందులో అంబేద్కర్ భవనం నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు దీంతో తప్పకుండా అంబేద్కర్ భవనం నిర్మించి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, రఘుపతి రెడ్డి, చల్ల చక్రపాణి, అబ్బు ప్రకాష్ రెడ్డి, కృష్ణమూర్తి చందం రవి, రవీందర్, హైదర్ , కొమ్ముల భాస్కర్,వెంకట్ రాజు రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుడుం వెంకటేష్, చిరంజీవి, ముక్కెర ముఖేష్ అరకిల దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా గుత్తికోయ గుడాల్లో వెలిసిన పోస్టర్లు

**-పోస్టర్లపై ఆరా తీస్తున్న వెంకటాపూర్ పోలీసులు**



**ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
ఎన్నడూలేని విధంగా ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలంలో గల గుత్తికోయ గుడాల్లో మావోయిస్టులపై వ్యతిరేకంగా రాత్రి వాల్ పోస్టర్లు వెలిశాయి. ముఖ్యంగా మండలంలోని నారాయణపూర్ గ్రామ శివారులోగల అటవీ ప్రాంతంలో ఉన్న బండ్ల పహాడ్ గుత్తికోయగూడెంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆదివాసీ యువజన సంఘం పేరుతో మావోయిస్టులను వ్యతిరేకిస్తూ వారి వారి గుడిసెలకు వాల్ పోస్టర్లు వేశారు.సదురు పోస్టర్లలో ఉన్న వివరాలు ఇలా ఉన్నాయి..అడవుల్లోకి ఆదివాసులు వెళ్లకుండా కర్రె గుట్టల్లో మావోయిస్టులు బాంబులు పెట్టామని ప్రకటించటం సిగ్గుచేటని అన్నారు.ఆదివాసీ లకు జీవనదారం అయినా అడవుల్లోకి వారిని వెళ్ళకుండా కుట్రలు చేయటం సరైంది కాదని పోస్టర్లో పేర్కొన్నారు. మావోయిస్టులారా..ఇదేనా మీ సిద్ధాంతం..ఇదేనా మీ పోరాటమని ఆ వాల్ పోస్టర్ లలో పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న వెంకటాపూర్ పోలీసులు గుత్తికోయ గుడాల్లో పర్యటించి వాల్ పోస్టర్లపై ఆరాతీసుస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా వెంకటాపూర్ మండలంలోని వెంకటాపూర్,పాలంపేట గ్రామాల్లో సైతం వాల్ పోస్టర్లు వెలువడటం జిల్లాలో తీవ్ర చర్చనీయంగా మారింది.

## అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తుంది

**-బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి**

**ఆత్మకూరు, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**
అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆత్మకూర్ మండలంలోని గూడెప్పాడ్ విగ్రహం వద్ద బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లా డుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం డా బీఆర్ అంబేద్కర్ కృషిని, గౌరవించు కుంటూ అంబేద్కర్ ఆలోచన విధానా న్ని స్ఫూర్తిగా తీసుకుని అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో పెట్టడం జరిగిందనీ,అ ంబేద్కర్ జీవితానికి సంబంధించిన 5 ముఖ్యమైన ప్రదేశాలను బిజెపి ప్రభు త్వం 'పంచతీర్థాలుగా' వాటిని చారిత్ర క, సాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలుగా తీర్చిదిద్ది దేశ ప్రజలంతా ఆ ప్రాంతాలను సందర్శించి నివాళులర్పించే విధంగా అభివృద్ధి చేశామ న్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో ఉత్స వాలను ఘనంగా నిర్వహిస్తోందనీ నరేంద్ర మోదీ నేతృత్వంలో అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఆ మహనీ యుడి ఆశయ సాధన కోసం బిజెపి పునరంకితమై పనిచేస్తుందని పేర్కొ న్నారు. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పెంచికలపేట, నీరుకుళ్ల, పెద్దాపూర్, అక్కంపేట గ్రామాలలో బిజెపి కార్యకర్తలు ఉత్సవాలు నిర్వహించారు. కిసాన్ మోర్చా నియోజకవర్గ కో కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ అధ్యక్షులు సదానందం, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ముద్దెర గోపాల్, బూత్ అధ్యక్షులు సునీల్ రెడ్డి, కాడబోయిన సునీల్, లకిడి నాగరాజు, కోరుకొప్పుల ప్రశాంత్, గంటా రాహుల్ రెడ్డి, జిట్టా మధు, రాచర్ల నరేష్, మేక కృష్ణారెడ్డి, బలభద్ర సాయి రాం, కందకట్ల దిలీప్, బలభద్ర భిక్షపతి, కౌటం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

